Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 12


ఆదివారం, 23 ఫిబ్రవరి, 2025


HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## రాహుల్‌గాంధీతో మధుయాష్కీ భేటీ



హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ శనివారం ఢిల్లీలో భేటీ అయ్యారు. రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలతో పాటు తాజాగా నిర్వహించిన కులగణన, దానికి ప్రజల్లో వచ్చిన స్పందనను మధుయాష్కీ, రాహుల్‌కు వివరించారు. ప్రభుత్వ పాలన తీరు ఎలా ఉందని రాహుల్‌గాంధీ యాష్కీని అడిగి తెలుసుకున్నట్టు తెలిసింది. అయితే కులగణన, బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రజా భవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పార్టీకి చెందిన బీసీ నేతలతో సమావేశం నిర్వహించగా, మధుయాష్కీ మాత్రం ఆ మీటింగ్‌కు రాకుండా ఢిల్లీకి వెళ్లి రాహుల్‌తో భేటీకావడంపై పార్టీలో చర్చనీయాంశంగా మారింది.



# కుప్పకూలిన సొరంగం

**ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో.. ప్రమాదం**

**8 మంది మిస్సింగ్**

**దోమలపెంట సమీపంలో..**

**శ్రీశైలం ఎడమగట్టు నుంచి 14 కి.మీ దూరంలో కుంగిన టన్నెల్ పైకప్పు**

**తప్పించుకున్న 47మంది**

**నాగర్‌కర్నూల్/హైదరాబాద్, ఫిబ్రవరి 22:** శ్రీశైలం ఎడమగట్టు కాల్వ(ఎస్ఎల్‌బీసీ) సొరంగంలోని ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. మట్టిదిబ్బలు కూలిపడి అందులో 8 మంది కార్మికులు చిక్కుకుపోగా..ప్రమాదాన్ని వేగంగా పసిగట్టిన 47మంది బయటకు పరుగులు తీశారు. విషయం తెలిసిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. ప్రమాద ఘటన వివరాలు తెలుసుకోవడానికి ప్రధాని నరేంద్ర మోదీ సీఎం రేవంత్‌రెడ్డికి ఫోన్ చేశారు. కార్మికులను బయటకు రప్పిం చడానికి పూర్తిస్థాయిలో కేంద్ర ప్రభుత్వ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. కాగా, కార్మికులను బయటకు తీసుకురావడానికి ఎన్డీఆర్ఎఫ్, – మిగతా 2వ పేజీలో



# మా లెక్క.. 100% పక్కా

## బీసీలకు కులగణన నివేదికనే బైబిల్, భగవద్గీత, ఖురాన్

**కులగణనను అడ్డుకునేందుకు కుట్రలు.. కోటా అడుగుతారనే కేంద్రం లెక్క చెప్పట్లే**

**కేసీఆర్ చేసిన సర్వే తప్పుల తడక.. మా సర్వే లెక్క ఎక్కడ తప్పిందో చెప్పాలి**

**కేసీఆర్, సంజయ్, కిషన్‌రెడ్డికి సీఎం సవాల్ బీసీ నేతలతో ప్రజాభవన్‌లో సమావేశం**



**హైదరాబాద్:** దేశవ్యాప్తంగా నిర్వహించే జనగణనలో కులగణనను చేర్చాలని, తెలంగాణ ప్రభుత్వం చేసిన సర్వేతో ఆ లెక్కలను పోల్చి చూసి ఎవరి లెక్క తప్పో, ఎవరిది ఒప్పో నిరూపించాలని భాజపాకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. "ఎక్కడ.. ఏ వార్డులో, ఏ వీధిలో ఉన్నవారి లెక్కలు తప్పున్నాయో కేసీఆర్, కేటీఆర్, కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చూపాలి. ఫలానా గ్రామంలో బీసీలను ఓసీలని నమోదు చేశారని నిరూపించ కుండా.. కుట్రలో భాగంగానే తప్పులున్నాయంటూ దుష్ప్రచారం చేస్తున్నారు" అని ఆయన మండిపడ్డారు. తాను స్వయంగా బాధ్యత తీసుకుని సర్వే చేయించానని, మొత్తం సమాచారాన్ని సేకరించి నివేదిక రూపొందించామని స్పష్టం చేశారు. సర్వేలో ఎందుకు పాల్గొనలేదని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుల ఇంటి ముందు డప్పు కొట్టాలని బీసీ సంఘాలను కోరారు. కాంగ్రెస్‌కు చెందిన బీసీ వర్గాల నేతలతో శనివారం ప్రజాభవన్‌లో సమా వేశం నిర్వహించారు. రాబోయే జనగణనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కులగణన చేయాలని ఈ సమావేశం వేదికగా తీర్మానం చేస్తున్నామని సీఎం చెప్పారు. ఇందులో ఉప ముఖ్య మంత్రి భట్టి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీ వీహెచ్, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, – మిగతా 2వ పేజీలో

## మీనాక్షి రాకతో మళ్లీ మొదటికి

**టీపీసీసీ నూతన కార్యవర్గ నియామక ప్రక్రియకు బ్రేక్**



టీపీసీసీ నూతన కార్యవర్గ నియామక ప్రక్రియకు మళ్లీ బ్రేక్ పడింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జిగా మీనాక్షీ నటరాజన్ రానుండడంతో కూర్పు ప్రక్రియ మళ్లీ మొదటికి వచ్చినట్టయింది. టీపీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ గౌడ్ ను నియమించి.. చాలా కాలమవుతున్నా నూతన కార్యవర్గాన్ని మాత్రం ఏర్పాటు చేయలేదు. ఇటీవల దీనిపై ఢిల్లీ స్థాయిలో కొంత కసరత్తు జరిగినా కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో కొత్త ఇన్ చార్జిగా నియమితులైన మీనాక్షి మరో రెండు రోజుల్లో హైదరాబాద్ వచ్చి బాధ్యతలు చేపట్టనున్నారు. 23న టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొననున్నారు. అనంతరం టీపీసీసీ కార్యవర్గంతోపాటు నామినేటెడ్ పదవులు, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపైనా ఆమె సమీక్షించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కొన్ని రోజుల క్రితమే టీపీసీసీ కార్యవర్గంపై కసరత్తు జరిగింది. రెడ్డి, ఎస్సీ మాదిగ, ఎస్టీ లంబాడా, మైనార్టీ వర్గాల నుంచి ఒక్కొక్కరిని వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నియమించాలన్న ప్రతిపాదన వచ్చింది. ఈ క్రమంలో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పోటీ పడ్డారు. మాదిగ సామాజిక వర్గం నుంచి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, మాజీ మంత్రి చంద్రశేఖర్, ఎమ్మెల్యే సత్యనారాయణ పోటీలో ఉన్నారు. ఇక, ఎస్టీ కేటగిరీలో బలరాం నాయక్, బెల్లయ్య నాయక్, మైనారిటీ కేటగిరీలో అజారుద్దీన్, ఫిరోజ్ ఖాన్

## రాష్ట్రాన్ని దివాలా తీయించారు

**కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం**

**సీఎం అసమర్థతతో ఆర్థిక లోటు గరిష్ట స్థాయికి చేరిందని మండిపాటు**

**రేవంత్‌రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచంలా ఉన్నారని ఆరోపణ**

హైదరాబాద్: పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దివ్యంగా ఉన్న రాష్ట్రం 15 నెలల కాంగ్రెస్ పాలనలో దివాలా తీసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థతతో రాష్ట్ర ఆర్థికలోటు గరిష్ట స్థాయికి చేరిందని విమర్శించారు. తిక్క నిర్ణయాలు, హైడ్రా లాంటి దిక్కుమాలిన విధానాలతో రాష్ట్ర ఆదాయం పూర్తిగా పడిపోయిందని దుయ్యబట్టారు. తన చేతగానితనంతో కేవలం ఒక్క ఏడాదిలోనే అన్ని రంగాలనూ సీఎం చావుదెబ్బ కొట్టాడని వ్యాఖ్యానించారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, డాక్టర్ మెతుకు ఆనంద్, పట్నం నరేందర్‌రెడ్డితో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'అధికారంలోకి వచ్చినప్పటి నుంచే కాంగ్రెస్ నేతలు రాష్ట్ర ఆర్థిక ప్రగతిపై ఒక ఎజెండా ప్రకారం అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. తల్లి లాంటి రాష్ట్రాన్ని కేన్సర్‌తో పోల్చిన దుర్మార్గుడు రేవంత్‌రెడ్డి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలుసుకోకుండా ఇష్టారీతిన వ్యాఖ్యలు చేస్తూ తెలంగాణ పరువు తీస్తున్నాడు. రేవంత్‌రెడ్డి అబద్ధాలను బట్టబయలు చేస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల తెలంగాణ స్టేట్ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్‌ను విడుదల చేశారు. సీఎం చెబుతున్న అబద్ధాలను తిప్పికొడుతూ సమగ్ర నివేదిక ద్వారా వాస్తవాలు బయట పెట్టారు. మాజీ సీఎం కేసీఆర్‌కు మంచిపేరు వస్తుందనే భయంతో వెబ్‌సైట్ నుంచి ఈ నివేదికను ప్రభుత్వం తొలగించింది'అని కేటీఆర్ ఆరోపించారు.

**ఆరు గ్యారంటీలు అమలు చేసిన చోటే కాంగ్రెస్ పోటీ చేయాలి**

సీఎం రేవంత్ రంకెలు వేయడం మాని పాలనపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని కేటీఆర్ హితవు పలికారు. ఆరు గ్యారంటీలు



అమలు చేసిన చోటే కాంగ్రెస్ పోటీ చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తామన్న చోటే సీఎం ఓట్లు అడగాలని సూచించారు. 'రాబోయే రోజుల్లో రేవంత్ ఆడబిడ్డల పుస్తెల తాడు కూడా ఎత్తుకుపోతాడు. కేంద్ర మంత్రి బండి సంజయ్ రక్షణలో రేవంత్ ఉన్నాడు. రేవంత్, బండి సంజయ్‌ను ఆర్ఎస్ బ్రదర్స్ అనుకుంటున్నారు. బిల్డర్ల నుంచి చదరపు అడుగుకు రూ.150 వసూలు చేస్తున్న రేవంత్ ప్రభుత్వం 'ఆర్ఆర్ టాక్స్'విధిస్తోందని గతంలో ప్రధాని ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వాన్ని బీజేపీ ఎందుకు కాపాడుతోందో చెప్పాలి. బీజేపీలో చేరేందుకు రేవంత్ లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నారా? సుంకిశాల ప్రమాదంలో రేవంత్ ఎవరిని కాపాడుతున్నారో తెలుసు. కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటా కోసం డిమాండ్ చేస్తే ఉద్యోగం పోతుందని సీఎం భయపడుతున్నాడు. కృష్ణా జలాల దోపిడీ జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును అసెంబ్లీ వేదికగా ఎండగడతాం. తెలంగాణను ఎవరు తక్కువ చేసి దూషించినా అదే స్థాయిలో సమాధానం ఇస్తాం'అని కేటీఆర్ స్పష్టం చేశారు.


## అంగన్వాడీలో కొలువులు

**మహిళా శిశు సంక్షేమ శాఖలో జాతర**

**సర్కారు గ్రీన్‌సిగ్నల్**

**మొత్తం పోస్టులు 14,236**

**టీచర్లు: 6,399, హెల్పర్లు: 7,837**



**హైదరాబాద్, ఫిబ్రవరి 22:** మహిళా శిశు సంక్షేమ శాఖలోని పోస్టులను త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోతోంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి గ్రీన్‌సిగ్నల్ ఇస్తూ ఈ మేరకు ఆ శాఖ మంత్రి సీతక్క ఫైల్‌పై సంతకం చేశారు. 6,399 అంగన్వాడీ టీచర్లు, 7,837 హెల్పర్ల పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. మొత్తం 14,236 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్‌ను ప్రభుత్వం జారీ చేయనుంది. జిల్లాల వారీగా నోటిఫికేషన్లను ఆయా జిల్లా కలెక్టర్లే విడుదల చేయనున్నారు. తెలంగాణలో ఇంత పెద్దసంఖ్యలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కొలువులను భర్తీచేయడం ఇదే తొలిసారి. ఖాళీల భర్తీ ప్రక్రియతో అంగన్వాడీ కేంద్రాలు మరింత పటిష్టం కానున్నాయి. క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత కూడా తగ్గే అవకాశముంది.

**తెలంగాణ రాష్ట్రంలో కాపు మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు వెళ్లాలి** 2 లో

**గెలిచిన వెంటనే ప్రభుత్వంపై యుద్ధం స్టార్ట్ చేస్తాం..: సంజయ్** 3 లో

# ఎంపీ వద్దిరాజు ఉత్తేజిత ప్రసంగం



కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం సిద్ధించి 80ఏండ్లు సమీపిస్తున్నా కూడా బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, చట్టసభలలో రిజర్వేషన్స్ లేకపోవడం తీవ్ర బాధాకరమ న్నారు. హైదరాబాద్ మియాపూర్ సత్యభారతి కన్వెన్షన్ హాలులో శనివారం జరిగిన మున్నూరు కాపు, కాపు ప్రతినిధుల సమావేశానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన ఉత్తేజిత ప్రసంగం చేస్తూ, బీసీలు తమ న్యాయమైన హక్కుల సాధనకు,రాజ్యాధికారంలో జనాభా దామాషా ప్రకారం వాటా దక్కించుకునేందుకు సమరశీల పోరాటాలకు సిద్ధమవ్వాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.దేశ జనాభాలో 50 శాతానికి పైగా ఉండి కూడా అన్ని రంగాలలో అన్యాయానికి గురి కావడం శోచనీయమన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2014లో ఒకే ఒక రోజు జరిపించిన సమగ్ర కుటుంబ సర్వే దేశంలోని అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందినదని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఆ రోజు దేశ విదేశాలలో నివసిస్తున్న తెలంగాణ వాళ్లు తరలివచ్చి సర్వేలో భాగస్వాములైన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. శాస్త్రీయంగా, సమగ్రంగా, అర్ధవంతంగా జరిగిందని,అందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి బోగస్ సర్వే చేయించారని పేర్కొన్నారు.పదేళ్ల కాలంలో జనాభా 13.5% పెరుగుతుందని,ఆ లెక్కన చూస్తే తెలంగాణ జనాభా 4 కోట్ల 30 లక్షలు ఉంటుందని ఎంపీ వద్దిరాజు తెలిపారు.అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం జరిపించిన సర్వేలో 3 కోట్ల 70 లక్షలు మాత్రమే చూపించడం క్షమించరాని తప్పు అని ఆయన మండిపడ్డారు.రాష్ట్రం మొత్తం జనాభాను,మున్నూరుకాపులతో పాటు బీసీలలోని అన్ని కులాల జన సంఖ్యను తక్కువ చేసి చూపి అణచివేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.ఈ విషయంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లు వెంటనే స్పందించి బీసీల పక్షాన గట్టిగా నిలబడి ముఖ్యమంత్రిని నిలదీయాలని, లేనిపక్షంలో భవిష్యత్ తరాలు క్షమించవని స్పష్టం చేశారు.రీసర్వేను 3.1% మాత్రానికే పరిమితం చేయకుండా,ప్రజలందరిని భాగస్వాములను చేయాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.ఇందుకోసం పీసీసీ అధ్యక్షుడు మహేష్,మంత్రి పొన్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై వత్తిడి పెంచాల్సిందిగా సలహా ఇచ్చారు.ఏపీలో పవన్ కళ్యాణ్ ప్రబల రాజకీయ శక్తిగా ఎదిగారని,మన రాష్ట్రంలో కూడా గణనీయమైన సంఖ్యలో ఉన్న మున్నూరుకాపులం బీసీలలోని ఇతర కులాల వారితో స్నేహపూర్వకంగా ముందుకు సాగుతూ రాజ్యాధికారం వైపు అడుగులేద్దామని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు. అవసరమైన ప్రతి సందర్భంలో మనం సంఘటిత శక్తిని ప్రదర్శించాలని,ఐకమత్యమే బలం అని గుర్తు చేసుకుంటూ ముందుకు సాగుదామన్నారు.చట్టసభలలో 33%, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 % రిజర్వేషన్స్, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ సాధనకు,బోగస్ సర్వే నివేదికను తిప్పికొడుతూ మార్చి చివరి వారంలో లేదా ఏప్రిల్ నెలలో మున్నూరుకాపుల భారీ బహిరంగసభ జరుగుతుందని ఎంపీ వద్దిరాజు తెలిపారు.ఈ సమావేశంలో "జై మున్నూరుకాపు జైజై మున్నూరుకాపు","జై కాపు జైజై కాపు","వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి మున్నూరుకాపు,కాపుల ఐక్యత వర్ధిల్లాలి"అనే నినాదాలు మిన్నంటాయి.తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రాంమోహన్,ప్రముఖ జర్నలిస్ట్ చందు జనార్ధన్, ఐఆర్ఏస్ రిటైర్డ్ అధికారి మంగబాబు,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య,పటేల్ యూత్ ఫోర్స్ ఫౌండర్ కొత్త లక్ష్మణ్ పటేల్ తదితర ప్రముఖుల ఆధ్వర్యాన ఏర్పాటైన ఈ సమావేశంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు ప్రసంగించారు.

# మీనాక్షి రాకతో మళ్లీ మొదటికి..

(మొదటి పేజీ తరువాయి)

పేర్లు తుది పరిశీలనలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొత్త మేడమ్ వచ్చాక మరింత కసరత్తు చేసి పేర్లను ఫైనల్ చేయనున్నట్లు తెలిసింది. అయితే, ఇప్పటికే వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న జగ్గారెడ్డిని ఆ పదవి నుంచి తప్పిస్తే ఏ పదవి అప్పగిస్తారన్న చర్చ నడుస్తోంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీట్ల వ్యవహారం కూడా పార్టీలో హాట్ టాపిక్ గా మారింది. వచ్చే నెల 29న మొత్తం 5 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీట్లు ఖాళీ కానున్నాయి. ఇందులో కాంగ్రెస్ కు 3 సీట్లు పక్కాగా దక్కే అవకాశం ఉంది. ప్రస్తుతం పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న జీవన్ రెడ్డిని ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా నియమిస్తారన్న ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, కమ్మ సామాజిక వర్గం నుంచి కుసుమ్ కుమార్, యాదవ సామాజిక వర్గం నుంచి అంజన్ యాదవ్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. అయితే, జీవన్ రెడ్డి సేవలను ప్రభుత్వ స్థాయిలో వినియోగించుకోవాలని భావిస్తే.. సలహాదారు పదవి అప్పగించే అవకాశం ఉందన్న చర్చ నడుస్తోంది. మజ్లిస్ సిటింగ్ సీటును కాంగ్రెస్ కు ఇచ్చేలా ఒప్పించి.. ఒక బీసీకి ఇవ్వాలన్న ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఇందుకు మజ్లిస్ ఒప్పుకొంటే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. మొత్తంగా కొత్త ఇన్ చార్జి రాకపై కాంగ్రెస్ వర్గాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది.

# తెలంగాణ రాష్ట్రంలో కాపు మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు వెళ్ళాలి

## హైదరాబాద్ మార్చిలో భారీ మున్నూరుకాపుల ఆత్మ గౌరవ సభ...







**లింగంపల్లి, ఫిబ్రవరి 22(వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్రంలో కాపులు మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి సమిష్టిగా తమ హక్కులు సాధించుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా శనివారం మియాపూర్ లోని సత్య భారతి కన్వెన్షన్ నందు కాపు మున్నూరు కాపు ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్, రాష్ట్ర కాపు జేఏసీ ప్రధాన కార్యదర్శి రంగిశెట్టి మంగబాబు, మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఈ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆంధ్ర, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రూ.5వేల కోట్ల రూపాయల నిధులతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో కుల గణనలో మున్నూరు కాపు లకు జరిగిన అన్యాయంపై సమిష్టిగా పోరాటం చేయాలని నిర్ణయించి మార్చి చివరి వారంలో ఆత్మగౌరవ సభను హైదరాబాదులో నిర్వహించాలని, కాపులకు మున్నూరు కాపులకు రాజకీయంగా, సామాజికంగా గాని ఏ విధమైన ఇబ్బంది జరిగిన సమైక్యంగా ఎదుర్కొనేందుకు ముందుకు వెళ్లాలని ఈ మూడు అంశాలపై సమావేశంలో తీర్మానించారు. దీని కోసం ఐక్యవేదికను ఒకటి ఏర్పాటు చేయాలని నిర్ణయించడం



జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన రాజ్యసభ సభ్యులు మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర, భారతీయ జనతా పార్టీ రాజ్యసభ సభ్యులు కోవా లక్ష్మణ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, తమిళనాడు ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల పట్ల అధికార ప్రభుత్వం అణచివేత ధోరణి అవలంబిస్తూ బీసీలను అందులో మున్నూరు కాపులను తక్కువ చూపించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల శక్తి నిరూపణకు సమయం అసనమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రామదాస్, లక్ష్మీకాంతం, టిఎస్పీఎస్సి విటల్ ,తెలంగాణ విటల్ , మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి పద్మ, హైదరాబాద్ జిల్లా మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు మహేందర్





కుమార్ పటేల్, మున్నూరు కాపు సంఘం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాపట్ల మురళి, కోఆర్డినేటర్ దాదె వెంకట్, మున్నూరు కాపు పెద్దలు మీసాల చంద్రయ్య, అరవ రామకృష్ణ, మరికల పోతు సుధీర్, సమ్మెట ప్రసాద్, ప్రసాద్, పెన్ టీంమెంటర్స్ డాక్టర్ పి ఎల్ ఎన్ పటేల్, బేటి శ్రీధర్, ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు బాలా శ్రీనివాస పటేల్, ఉద్యోగుల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నేతిమంగమ్మ, నిర్మల, పర్సా పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మా లెక్క.. నూరు శాతం పక్కా

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "మీకు(బీసీలకు) ఏమీ చేయకుండా ఫాంహౌస్‌కు పరిమితమైనవారు మంచివాళ్లయ్యారు. కష్టపడి సర్వే చేయించిన నన్ను తిడుతున్నారు. ఇలాంటి సందర్భంలో మీరు అండగా నిలబడకపోతే ఎలా? అసెంబ్లీలో సర్వే నివేదికను ఆమోదించి చట్టబద్ధత కల్పించేవరకూ నాదీ బాధ్యత. ఇంత చేశాక మంచి చేశారని అనకున్నా పర్వాలేదు. చెడ్డవాడని ఎలా అంటారు?

### సర్వే నివేదికే బైబిల్, భగవద్గీత, ఖురాన్..

సర్వే నివేదికను అనాథలా వదిలివేయకండి. ఇదే బీసీలకు బైబిల్, భగవద్గీత, ఖురాన్. ఇది మీ ఆస్తి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని బీసీ సంఘాలు మార్చి 10లోగా సమావేశాలు ఏర్పాటు చేసుకుని సర్వే లెక్కలు పక్కాగా ఉన్నాయని తీర్మానాలు చేయాలి. జనగ ణనలో భాగంగా కులగణన చేయాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానించాలి. తద్వారా వారికి రాజకీయంగా, విద్య, ఉద్యోగాలపరంగా ప్రయోజనం చేకూరుతుంది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన లెక్కలను వద్దనుకుంటే జీవితంలో మళ్లీ బీసీలకు ఇలాంటి అవకాశం రాదు. నివేదికను సొంతం చేసుకోకుండా ఇంకా ఏదో ప్రయోజనం కావాలని ఆశిస్తే.. దాన్ని కేసీఆర్, కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మీకు అందనివ్వరు. మోదీకి కూడా కులగణన చేయక తప్పని పరిస్థితి కల్పించాలి. తెలంగాణ సర్వే నివేదిక దేశానికి మొత్తం ఆదర్శమని రాహుల్ గాంధీ మాట్లాడుతుంటే మోదీ తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి ఉంటుంది. జనగణనలో కులగణనను చేర్చితే భాజపా బండారం బయటపడుతుంది. ఆ పార్టీలో ఉన్న ఒకట్రెండు ఆధిపత్య సామాజికవర్గాలకు నష్టం జరుగుతుందనే సర్వేపై కుట్రలు చేస్తున్నారు.

### నూరు శాతం పారదర్శకం..

మా నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశించారని, పార్టీ కోరుకుంటోందని కులగణన సర్వే చేశాం. నూరు శాతం పారదర్శకంగా చేయించాను. కేసీఆర్ 12 గంటల్లో సర్వే చేసి కాకిలెక్కలు చెబితే.. మా ప్రభుత్వం లక్షల మంది ఉద్యోగులతో 50 రోజులపాటు సర్వే చేసి నివేదిక తయారు చేసింది. ఈ లెక్కలు తప్పని ఎవరైనా అంటే.. వాటితో పోల్చడానికి దేశంలో వేరే లెక్కలేమీ లేవు. వేటిని ఆధారం చేసుకుని బీసీలు కొట్లాడతారో చెప్పాలి. ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టకుండా మౌనంగా ఉంటే నష్టపోతారు. సర్వే నివేదికను కాంగ్రెస్ నేతలు ప్రజల వద్దకు తీసుకెళ్లాలి. రాజ్యాంగానికి కూడా పలుమార్లు సవరణలు చేశారు. భవిష్య త్తులో జనాభా పెరిగినా, తగ్గినా ఈ లెక్కల ఆధారంగా మార్చుకోవచ్చు. బీసీలవే కాదు.. అన్ని వర్గాల వివరాలు సేకరించాం. చిన్న చిన్న కులాల లెక్కలూ సేకరించాం. ఎక్క డా తప్పులు జరగకుండా చూడాలని అధికారులకు గట్టిగా చెప్పాం. రెండో విడత నమోదు పూర్తయ్యాక చట్టబద్ధత కల్పిస్తాం. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇలాంటి సాహసం చేయలేదు.



### బీసీల లెక్క ఎక్కడ తగ్గింది?

భారాస హయాంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే తప్పులతడకగా ఉందనే.. బయటపెట్టలేదు. ఆ వివరాలను ఎన్నికల కోసం వాడుకున్నారు తప్ప ప్రజల కోసం వినియోగించలేదు. మేం చిత్తశుద్ధితో కులగణనపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశాం. ప్రణాళికా శాఖకు అప్పగించి.. పకడ్బందీగా నిర్వహించాం. కేసీఆర్ సర్వే ప్రకారం బీసీలు 51% మంది మాత్రమే. కానీ, మన కులగణన ప్రకారం 56.33%. బీసీల లెక్క ఎక్కడ తగ్గిందో చెప్పండి. బీసీల లెక్క తేలితే.. వారు తమ వాటా అడుగుతారనే సర్వేపై కొందరు కుట్ర చేస్తున్నారు.

*గుజరాత్‌లో ముస్లింలు ఓబీసీ కేటగిరీలో ప్రయోజనం పొందుతున్నారని తాను ఎప్పుడూ మీడియాలో చెప్పుకోలేదని మోదీ 2023లో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. కానీ, ముస్లింలను రేవంత్‌రెడ్డి బీసీల్లో కలిపారని బండి సంజయ్ అంటున్నారు. ఈరోజు మనం సేకరించిన లెక్క నూటికి నూరు శాతం పక్కా. అలా కాదని ఎవరు చెప్పినా నమ్మొద్దు. దీన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత మీ అందరిపై ఉంది. సర్వే ప్రక్రియతో నా బాధ్యత పూర్తయింది. దీన్ని గమ్యం వరకు చేర్చే బాధ్యత మీదే" అని అన్నారు.*

# కుప్పకూలిన సొరంగం

(మొదటి పేజీ తరువాయి)

ఎస్డీఆర్ఎఫ్ దళాలు సహాయక చర్యలను కొనసాగిస్తున్నాయి. నీటి ఊట లీకేజీతో మట్టిదిబ్బలు బురదగా పేరుకుపోవడం వల్లే ప్రమాదం జరిగిందని అధికారులు భావిస్తున్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలోని ప్రాజెక్టు నిర్మాణం పనుల్లో శనివారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. అండర్‌గ్రౌండ్ టన్నెల్ నిర్మాణ పనులు జరుగుతున్న క్రమంలో శ్రీశైలం ఎడమగట్టు ప్రాంతం నుంచి 14 కిలోమీటర్ల దూరంలో జరుగుతున్న నిర్మాణ పనుల వద్ద సుమారు మూడు మీటర్ల మేర మట్టిదిబ్బలు కూలిపడ్డాయి. దీంతో అక్కడే పనుల్లో నిమగ్నమైన కార్మికుల్లో మట్టిదిబ్బలతో పాటు నీటిఊట లీకేజీ వల్ల 8 మంది బురదలోనే చిక్కుకున్నారు. మరో 47 మంది కార్మికులు నీటిఊట ను గుర్తించి బయటకు పరుగులు తీశారు.

**ప్రమాదానికి కారణాలు ఇవే..:** ఐదేళ్ల కాలంగా ఎలాంటి పనులు చేపట్టకపోవడంతో ఆ ప్రాంతంలో టన్నెల్ బిగించిన రాక్ బోల్ట్ నీటి ఊటకు మెత్తబడి ప్రస్తుతం చేపడుతున్న నిర్మాణ పనులకు భూమి కంపించడం వల్ల ప్రమాదం సంభవించినట్లుగా అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నీటిఊటను ఎప్పటికప్పుడు డీ వాటరింగ్ చేసేందుకు గత ప్రభుత్వం సుమారు రూ.29 కోట్లను మంజూరు చేయగా ఆ పనులు నత్తనడకన సాగడంతో రాక్ బోల్ట్‌లు మెత్తబడినట్లుగా చెబుతున్నారు. దీంతోపాటు జియాలాజికల్ సర్వే పూర్తి నివేదిక రాకముందే రక్షణ చర్యలు చేపట్టకుండా పనులు ప్రారంభించడంతోనే ఈ ప్రమాదం సంభవించి ఉంటుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**రంగంలోకి 'ఇంజినీర్ టాస్క్‌ఫోర్స్':** టన్నెల్ లోపల చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలను వేగవంతం చేసింది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్‌కు సాయం చేసేందుకు సైన్యానికి చెందిన 'ఇంజినీర్ టాస్క్‌ఫోర్స్' రంగంలోకి దిగింది. స్థానిక యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది.

### సీఎం రేవంత్‌రెడ్డికి ప్రధాని ఫోన్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదంపై ప్రధాని నరేంద్రమోదీ ఆరా తీశారు. ఘటనకు సంబంధించి సీఎం రేవంత్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. సొరంగంలో ఎనిమిది మంది కార్మికులు చిక్కుకున్నారని, వారిని కాపాడేందుకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టామని ప్రధానికి సీఎం వివరించారు. సహాయక చర్యలను మంత్రులు ఉత్తమ్,జూపల్లి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని ప్రధానికి చెప్పారు. సహాయక చర్యల కోసం వెంటనే ఎన్డీఆర్ఎఫ్ టీమ్‌ను పంపిస్తామని, పూర్తిస్థాయి సహకారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎంకు మోదీ భరోసా ఇచ్చారు.

### ప్రమాద ఘటనపై సీఎం సమీక్ష

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జరిగిన ఈ సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సాగునీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటన, ప్రస్తుత పరిస్థితిపై పూర్తి వివరాలను సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు. సొరంగంలో చిక్కుకున్న 8 మంది కార్మికులను కాపాడేందుకు సహాయక చర్యల్లో మరింత వేగం పెంచాలని సీఎం సూచించారు. గాయపడ్డ వారి పరిస్థితిని ఆరా తీసిన సీఎం, వారికి మెరుగైన వైద్యసాయం అందించాలన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభు త్వం అండగా ఉంటుందని భరోసా కల్పించాలన్నారు. సహాయక చర్యలు చేపట్టే విషయం లో అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్ ఆర్డీఎఫ్ బృందాలు ప్రమాదస్థలికి చేరుకోకున్నాయని సీఎంకు మంత్రి ఉత్తమ్ వివరించారు.

## కాంగ్రెస్ అసమర్థతోనే ఈ ఘటన: హరీశ్‌రావు

ఎస్ఎల్‌బీసీ కూలడం కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనమని మాజీమంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. శనివారం ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. చేయక చేయక ఒక ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఆరంభంలోనే అంతం చేసిన ఘనత కాంగ్రెస్ పాలకులదేనన్నారు. ప్రమాదంలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడగా, మరికొంత మంది లోపలే ఉన్నట్లు తెలుస్తోందన్నారు. వారిని క్షేమంగా బయటకు తీసుకొచ్చేందుకు సహాయక చర్యలు చేపట్టాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## ప్రమాదానికి సీఎందే బాధ్యత: కేటీఆర్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత సీఎం రేవంత్‌రెడ్డిదేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కుప్పకూలిన ఘటన మరువక ముందే మరో దుర్ఘటన జరగడం కాంగ్రెస్ వైఫల్యానికి నిదర్శనమన్నారు. పైకప్పు కూలిన ఈ ఘటనలో చిక్కుకున్న వారిని క్షేమంగా బయటకు తీసుకొచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టా లని సూచించారు. కాంట్రాక్టర్లతో కుమ్మక్కు కమీషన్ల వేటలో పర్యవేక్షణను గాలికొదిలేయడం వల్లే ఇలాం టి ఘటనలు జరుగుతున్నాయని శనివారం ఎక్స్ వేదికగా విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని ఒక బ్యారేజీలో కేవలం పిల్లర్ కుంగితే నానా హంగామా చేసిన కాంగ్రెస్ నేతలు, తమ హయాంలో జరుగుతున్న వరుస వైఫల్యాలపై ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు.

వాయిస్ టుడే
జనగళం - మనసేత్రం

హైదరాబాద్
ఆదివారం, 23 ఫిబ్రవరి, 2025

## రెడ్ రోజ్ స్కూల్‌లో ఎడ్యుకేషన్ (ఎక్సపో)కార్యక్రమం..



**జూబ్లీహిల్స్ 22 ఫిబ్రవరి (వాయిస్ టుడే):**రహేమాత్ నగర్ డివిజన్ ఎస్ పి ఆర్ హిల్స్లో గల రెడ్ రోజ్ హైస్కూల్లో ఎడ్యుకేషన్ సైన్స్ ఫెయిర్ వేడుకలను అధ్యాపకులు విద్యార్థులు జరుపుకున్నారు. విద్యార్థులు రకరకాల ఉత్పత్తులను తయారుచేసి ప్రదర్శనలు ఉంచారు.. విద్యార్థులు చేసిన ప్రయోగాలను విద్యార్థుల కుటుంభ సభ్యులు..అధ్యాపకులు.. అందించారు. ఈ కార్యక్రమం రెడ్ రోస్ స్కూల్ చెర్మన్ .. నీలా రమేష్ కుమార్. మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో. ప్రిన్సిపాల్ వానిశ్రీ... ఇంచార్జి .. పార్వతి..ఉపాధ్యాయులు పాల్గున్నారు..

## హరిహర క్షేత్ర దేవాలయ ప్రథమ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 22(వాయిస్ టుడే ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ 10వ వార్డు గండిమైసమ్మలోని ఈరోజు హరహర క్షేత్ర దేవాలయం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆలయ వార్షిక మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, బౌరంపేట పీఏసీఎస్ ఛైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, మహేందర్ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, ఆకుల బాబు, మరియు స్థానిక నాయకులు, అలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కలిసిన ప్రజలు

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 22(వాయిస్ టుడే):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన



పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు పలు శుభకార్యాల వేడుకల్లో, జాతర మహెూత్సవ మరియు శివరాత్రి ఉత్సవాల కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## కూన అంతయ్య గౌడ్,శోభారాణిల 54వ వివాహ వార్షికోత్సవంలో పాల్గొన్న కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 22( వాయిస్ టుడే )**చిత్తారమ్మ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ అంతయ్య గౌడ్,శోభారాణిల 54వ వివాహవార్షికోత్సవంలో లికెకెఎమ్ ట్రస్ట్ చైర్మన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు..అనంతరం కూన శ్రీనివాస్ గౌడ్ ఆ పుణ్యదంపతులకు 54వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో ప్రభు గౌడ్, నర్సింహా, బాలరాజ్, విజయ్ కుమార్, మహేందర్, నర్సింగరావు, అశోక్, హరి, వంశీ పాటు తదితరులు పాల్గొన్నారు..

## జలమండలి ఎండీ అశోక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



**ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):** జలమండలి ప్రధాన కార్యాలయం లో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గంలో పరిష్కారించవలసిన డ్రైనేజీ వ్యవస్థ మరియు వాటర్ వర్క్ పలు సమస్యలపై చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల కొరకై నిధుల మంజూరి గూర్చి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, భైరీ నవీన్ గౌడ్, నేమూరీ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గెలిచిన వెంటనే ప్రభుత్వంపై యుద్ధం స్టార్ట్ చేస్తాం..

**నమ్మక ద్రోహానికి...పోరాటానికి మధ్య జరుగుతున్న ఎన్నికలివి... నాకు మంత్రి పదవి ముఖ్యం కాదు... ప్రజలే ముఖ్యం**

**అందుకోసం ఎందాకైనా తెగిస్తా. రోడ్డెక్కి కొట్లాడేందుకు సిద్ధం... బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బీసీకు ద్రోహం చేస్తున్న పార్టీ కాంగ్రెస్**

**ఇప్పుడు బీసీ జపం చేస్తే నమ్మి మోసపోదామా? బీజేపీ అంటేనే బీసీల పార్టీ... నేను గెలిస్తే నా వేతనమంతా స్కూల్స్ అభివృద్ధికే ఇచ్చేస్తానని ప్రకటించిన అంజిరెడ్డి**






**కరీంనగర్, ఫిబ్రవరి 22 (వాయిస్ టుడే):** నమ్మక ద్రోహం నయవంచనకు పోరాటాలకు, ధర్మ రక్షణకు మధ్య ఎమ్మెల్సి ఎన్నికలు జరగబోతున్నాయని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. 6 గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన నయవంచన,నమ్మక ద్రోహానికి తగిన గుణపాఠం చెప్పాలని గ్రాడ్యుయేట్, టీచర్లకు పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు గెలిచిన వారం రోజుల్లోనే దీక్షలు,ఉద్యమాలతో కాంగ్రెస్ సర్కార్ పై యుద్ధం ఆరంభిస్తామని ప్రకటించారు. తనకు కేంద్ర మంత్రి పదవి ముఖ్యాం కానేకాదని,ప్రజలే తనకు ముఖ్యమని చెప్పారు. మంత్రిగా ఉంటూ గ్రూప్1 అభ్యర్థుల పక్షాన హైదరాబాద్ లో ఉద్యమించిన విషయాన్ని గుర్తు చేశారు.బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బీసీలకు వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ పార్టీ.ఇయాళ బీసీ జపం చేయడం సిగ్గు చేటన్నారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పచ్చీస్ ప్రభారీల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఏ అభ్యర్థిని నిలబెట్టినా గెలిపించే బాధ్యత మాదేనని నిరూపిస్తూ ఇంత పెద్ద సంఖ్యలో విచ్చేసిన కార్యకర్తలకు అభినందనలు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు రావడం తథ్యం. ప్రజలు బీజేపీకి ఓటేయడానికి సిద్ధంగా ఉన్నారు.టీచర్, గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటింటికీ వెళ్లి ఓట్లు వేసేలా కష్టపడాలి. ఎందుకంటే ఓటు అడిగే అర్హత బీజేపీకి మాత్రమే ఉంది.బీజేపీ గెలుపును కూడా ఎవ్వరూ ఆపలేరు.అన్ని సర్వేల్లోనూ అంజిరెడ్డి ముందస్తులో ఉన్నారు. రెండో స్థానం కోసమే కాంగ్రెస్, ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇప్పుడు బీసీ జపం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని చూస్తే నవ్వొస్తుంది. భారతీయ జనతా పార్టీ అంటేనే బీసీల పార్టీ. ప్రధానమంత్రి బీసీ వ్యక్తి. తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీనే సీఎంను చేస్తామని గత ఎన్నికల్లో అధికారికంగా ప్రకటించినం. కానీ కాంగ్రెస్ లో సీఎం ఎవరు? బీసీ జాబితాలో ముస్లింలను కలిపి బీసీలకు అన్యాయం చేస్తోందెవరు? బీసీలకు అన్యాయం జరిగితే నోరు మెదపనోరు బీసీ బీసీ అని జపం చేస్తుంటే మోసపోదామా? ఇతరులు ఎవరు గెలిచినా ఎన్నికల తరువాత వాళ్లంతా కాంగ్రెస్ లో చేరతారు.నిఖార్సుగా నిజాయితీగా నిలబడి మీ పక్షాన పోరాడేది బీజేపీ మాత్రమేనని గుర్తుంచుకోవాలి.బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులే లేక పోటీ నుండి తప్పుకుంది.కాంగ్రెస్ కూడా అభ్యర్థులు దొరకక బయటి వాళ్లను అరువు తెచ్చుకుంది. మాజీమంత్రి జీవన్ రెడ్డి పోటీ చేయబోనని తప్పుకోవడమే ఆ పార్టీపట్ల వ్యతిరేకతకు నిదర్శనం. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఓటుకు రూ.7 నుండి రూ.10వేలు పంచుతున్నారు.అయినా బాధపడాల్సిన పనిలేదు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పైసలు పంచినా, 2 లక్షల 25 వేల ఓట్లకుపైగా మెజారిటీతో ప్రజలు నన్ను గెలిపించారు. మేధావులు డబ్బుకు అమ్ముడుపోయే వ్యక్తులు రారు.తగిన గుణపాఠం చెబుతారు.బీజేపీ అభ్యర్థులను గెలిపించిన వారం రోజుల్లోనే ఉద్యోగ, ఉపాధ్యాయుల, నిరుద్యోగుల పక్షాన దీక్షలతో ఉద్యమాలు చేసి ప్రభుత్వ మెడలు వంచుతాం. ప్రభుత్వంపై యుద్ధం చేస్తాం.ఒక్క ఎల్ఆర్ఎస్ దరఖాస్తుకు రూ.లక్ష నుండి 10 లక్షల దాకా వసూలు చేయబోతున్నరు.ప్రజా సమస్యలపై,6 గ్యారంటీలపై బీజేపీ నిలదీస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎల్ఆర్ఎస్ పేరుతో వేల కోట్ల దోపిడీకి సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కోసం 25 లక్షల 53 వేల 786 దరఖాస్తులు వస్తే ఒక్కో దరఖాస్తుకు తక్కువలో తక్కువ లక్ష రూపాయల నుండి 10 లక్షల రూపాయల దాకా వసూలు చేసి రూ.50 వేల కోట్ల జమ చేయాలని సిద్ధమైనరు. ఖజానాలో పైసల్లేక అప్పుల పుట్టక గతిలేక ఎల్ఆర్ఎస్ పేరుతో భారీ దోపిడీకి స్కెచ్ వేసింది. ఇంతకు ముందు ఎల్ఆర్ఎస్ ద్వారా వచ్చేఆదాయమంతా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకే పోయేంది.ఏ వార్డులో ఎల్ఆర్ఎస్ ద్వారా ఎంత మొత్తం వస్తుందో అందులో 30 శాతం ఆ వార్డు అభివృద్ధికే ఖర్చు చేసేవాళ్లు. మిగిలిన 70 శాతం కూడా ఆ మున్సిపాలిటీ, కార్పొరేషన్ల అభివృద్ధికే ఖర్చు చేసేవాళ్లు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిబంధనలను ఎత్తేసింది. మొత్తం స్టేట్ ఖజానాకే జమ చేయాలని రూల్ తెచ్చి దోచుకునేందుకు సిద్ధమైంది. ప్రజల జేబులను గుల్ల చేసేందుకు సిద్ధమైంది.గత ఎన్నికల్లో ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేస్తామని ప్రజలకు మాట ఇచ్చారు. ఒక్క పైసా కూడా కట్టొద్దని ఊరూరా తిరిగి ప్రచారం చేశారు.మాటకు కట్టుబడాల్సిందే. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాల్సిందే. నిరుద్యోగులు, ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన నిలదీస్తుందెవరు? మీ కోసం జైలుకు పోయిందెవరు?మీ కోసం లాఠీ దెబ్బలు తిన్నదెవరు? మీ కోసం రక్తం చిందించిందెవరు? పీఆర్సీ కోసం,డీఏల కోసం, బదిలీలు,ప్రమోషన్లు,గ్రూప్1 అభ్యర్థుల పక్షాన కొట్లాడి కాళ్లు చేతులు విరగ్గొందెవరు. బీజేపీ కార్యకర్తలు కాకుండా ఇంకెవరైనా మీ పక్షాన పోరాటాలు చేశారా? నన్ను జైలుకు పంపేందుకు హిందీ పేపర్ లీక్ చేశారని అపవాదు వేసిన సంఘటనను మర్చిపోయారా? కేంద్ర మంత్రిగా ఉంటూ గ్రూప్1 అభ్యర్థుల పక్షాన పోరాడిన. ఎందుకంటే నాకు మంత్రి పదవి ముఖ్యం కానేకాదు. నాకు ప్రజలే ముఖ్యం. వాళ్ల సమస్యల పరిష్కారమే ముఖ్యం.అందుకోసం ఎందాకైనా తెగిస్తా. రోడ్డెక్కి కొట్లాడేందుకు సిద్ధం. ఎమ్మెల్సీ ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్.భారీ మెజారిటీతో గెలిచి తీరాలి. అందుకోసం కార్యకర్తలంతా సోషల్ మీడియాను విస్తృతంగా వాడుకోవాలని కోరుతున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెంకటరమణారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి,గోపి, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, వాసాల రమేశ్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు స్వచ్ఛత, పారిశుభ్రతను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత : కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

**ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):** చిల్కానగర్ డివిజన్లో స్వచ్ఛత ఈ సేవ అవగాహన కార్యక్రమాన్ని లాంచనంగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ప్రారంభించారు. సెంట్రల్ యూనివర్సిటీ ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ తార్నాక క్యాంపస్ పిల్లలతో ప్రొఫెసర్ రాజు నాయక్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో చిల్కానగర్ డివిజన్ ఆదర్శనగర్ లో స్వచ్ఛత ఈ సేవ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదర్శనగర్ లోని పరిసర ప్రాంతాలను జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది, క్యాంపస్ విద్యార్థుల తో కలిసి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఏ ఎం హెచ్ ఓ రంజిత్ పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించి మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకునే సోషల్ రెస్పాన్సిబిలిటీ తీసుకోవాలని ఇంటికి వచ్చే చెత్త సేకరణ రిక్షాకి ఇంటిలోని చెత్తని అందజేయాలని పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా చెత్త వేయకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కొనియాడారు. అనంతరం ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ హరిబండి లక్ష్మి ,ప్రొఫెసర్ రాజు నాయక్ రాజ్ కుమార్ ని వారి విద్యార్థులను వారు చేసే సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. అనంతరం ప్రొఫెసర్ రాజు నాయక్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మరియు జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందితో కలిసి మా యూనివర్సిటీ విద్యార్థులు ఇటువంటి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని చేసే అవకాశాన్ని కల్పించినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ మరి చిల్కానగర్ డివిజన్ పేద ప్రజల నివసించే ప్రాంతమని కార్పొరేటర్ తెలిపిన వెంటనే మరి కచ్చితంగా మా ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ తరపున సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కొరకు మా వంతు సహకారం ఉంటాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, విబీ నరసింహా, బొల్లెమ్ లక్ష్మణ్, శ్యామ్,సంతోష్ ,శానిటేషన్ ఎస్ఎఫ్ఏలు జవాన్లు సిబ్బంది బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



**ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):** ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం ఉప్పల్ మండలానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాధి ముభారాక్ చెక్కులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్లు ఉంటుందని ఇకనైనా రాబోయే లబ్ధిదారులకు తులం బంగారం కూడా అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన హరీష్, రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు,ఎం ఆర్ ఓ కార్యాలయ సిబ్బంది,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిది: ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చిల్కానగర్ న్యూ రామ్ నగర్ ప్రాంతానికి సంబంధించిన ఆరాధ్య అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని కాంగ్రెస్ పార్టీ చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు తెలియజేయడంతో...అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా 1,50,000మంజూరు చేయించి ఈరోజు ఎల్ ఓ సి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తెల్కల మోహన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,విజయ్ భాస్కర్ గంగ పుత్ర ,రాఘవేందర్ గుప్తా,శ్రీనివాస్ పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
ఆదివారం, 23 ఫిబ్రవరి, 2025

## ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు

రూ.1.95 కోట్లతో నాలాకు రిటర్నింగ్ వాల్ ల ఏర్పాటు:- ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి.. రూ.1.55 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం.. కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):** ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు.ఉప్పల్ డివిజన్ లోని శేషసాయి నగర్, మల్లిఖార్జున నగర్ కాలనీల గుండా నల్ల చెరువుకు వెళ్లె నాలాకు రిటర్నింగ్ వాల్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ఇక్కడి కాలనీలకు నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం కోసం రూ.1.95 కోట్ల నిధులను మంజూరు చేయించి శుక్రవారం రెండు కాలనీల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను రజితాపరమేశ్వర్ రెడ్డి అంద చేశారు.డివిజన్ లోని శేషసాయి నగర్ ,మల్లికార్జున్ నగర్ కాలనీలలో సీసీ రోడ్లలకు రూ.1.55 కోట్ల నిధులు మంజూరు చేయించి ఈ పత్రాలను రజితాపరమేశ్వర్ రెడ్డి మల్లికార్జున్ నగర్ ,శేషసాయి నగర్ కాలనీవాసులకు అంద చేశారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య,సత్తి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,బీమా నాయక్,అంబటీ ప్రభాకర్,సురేష్ ,ఆనంద్ ప్రభు సల్ల ప్రభాకర్ రెడ్డి,గాలయ్య ,ఓబుల్ రెడ్డి ,గోపి నాయక్,నాగేశ్వర్ రావు,దీపక్ ,శ్రీనివాస్ ,విజయ్ పాల్గొన్నారు.

## కూకట్ పల్లిలో కార్మిక రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలి

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి : ఫిబ్రవరి 22(వాయిస్ టుడే):** కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ను కలిసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఐఎన్ టిఎన్ యుసీ వైస్ ప్రెసిడెంట్ కాస నర్సింహా యాదవ్ ఇటీవల నూతనంగా ఏర్పాటైన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీలో కూకట్ పల్లి నియోజకవర్గానికి మూసాపేట్ డివిజన్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులు కాస నర్సింహా యాదవ్ ను నూతనంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా నియమించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ నేపథ్యంలో బండి రమేష్ అభినందించి కాంగ్రెస్ పార్టీని నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు కార్మిక విభాగాన్ని బలోపేతం చేస్తున్నా పరిశ్రామిక రంగంలో పని చేస్తున్న అర్హులైన కార్మికులకు సామాజిక న్యాయం, సమస్యలపై పోరాడాలని అలాగే సంఘటిత, అసంఘటిత కార్మికులు మరియు భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికుల కోసం ఉన్న ప్రభుత్వ పథకాలు ఇపించడంలోని వంతు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు, లక్ష్మయ్య, పుష్పరెడ్డి, సప్పిడి భాస్కర్, పడాల శివ నారాయణ, ప్రకాష్, హుస్సేన్, జమీర్, ఎండీ మోసిన్, మైసయ్య, ఎండీ నయీమ్, ఎజాజ్, మోసిన్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీ, విద్యార్థులు క్రమశిక్షణ లక్ష్యంతో ముందుకెళ్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు: కార్పొరేటర్ శిరీష బాబురావు



**కూకట్ పల్లిబీ ఫిబ్రవరి 22(వాయిస్ టుడే):** కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ఆంజనేయ నగర్ లో "సభ్యత ది స్కూల్" ప్రి-ప్రైమరీ అన్యువల్ డే మరియు గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మి ఆహ్వానం మేరకు మూసాపేట్ ఎన్.ఆర్.సి గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు విచ్చేసి చిన్న పిల్లలు ఎంతో చక్కగా ప్రదర్శించిన ఆట పాటలను తిలకించి వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శిరీష మాట్లాడుతూ వారికి చక్కటి విద్యను అందిస్తూ భవిష్యత్తుకు దృఢ పునాదులు వేస్తు చదువుతో పాటు పిల్లలు ఆహ్లాదకరంగా ఉండేందుకు ఆటపాటలతో వారిని ప్రోత్సహిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. అలాగే "నేటి బాలలే రేపటి పౌరులు" అనే విధంగా పిల్లలందరూ రేపటి భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని, గురువులకు, తల్లిదండ్రులకు మరియు సమాజానికి గొప్ప పేరు తెచ్చే విధంగా ఎదగాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాధ, కో ఆర్డినేటర్ శ్వేత, పరుశురాం, టీచర్స్, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



పటాన్ చెరు నియోజకవర్గం, వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: బీసీ కులగణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ప్రజాభవన్‌లో బీసీ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్

## భువనగిరి శ్రీ మంజునాథ్ ఉడిపి హోటల్లో దోషలో బొద్దింక పట్టించుకోని మున్సిపల్ సానిటేషన్ ఇన్స్పెక్టర్,జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్

భయాందోళనకు గురైన ఓ వ్యక్తి.. బ్రతిమలాడి దోషాను తీసివేసిన హోటల్ యజమాని

హోటల్స్, వైన్ షాప్ పర్మిట్ రూములను పరిశీలించే..జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్,మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్..గడ్డి పీకుతున్నారా.. అని ప్రజల ఆవేదనలు..



**భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):-** భువనగిరి శ్రీ మంజునాథ్ ఉడిపి హోటల్లో టిఫిన్ చేయడానికి వెళ్లిన ఓ వ్యక్తికి దోశలో బొద్దింక రావడంతో భయాందోళనకు గురైన ఆ వ్యక్తి హోటల్ యజమానిని పిలిచి దోశల్లో ఉన్న బొద్దింకను చూయించారు. మీ హోటల్లో శుచి శుభ్రత పాటించకపోవడంతో ఇలాంటి పురుగులు వస్తున్నాయని ఆ వ్యక్తి హోటల్ యజమానిని బెదిరించడంతో అందుకు కంగుతున్న ఓటర్ల యజమాని ఆ వ్యక్తిని బ్రతిమలాడి ఆ దోషను అక్కడి నుండి తొలగించారు. ఇటీవల కూడా ఓ వ్యక్తికి చెట్నీలో వెంట్రుకలు వచ్చినట్లు కూడా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ హోటల్ పై సంబంధిత జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ శానిటేషన్ ఎస్ఐ, శ్రద్ధ వహించకపోవడం శోచనీయమన్నారు. ఆయా శాఖల అధికారులు బోనగిరిలోని ఆయా హోటల్లు, వైన్ షాప్ పర్మిట్ రూముల వారు ఇచ్చే నెల మామూలు తీసుకొని ఆయా హోటళ్లపై, వైన్ షాప్ పర్మిట్ రూములపై నిఘా వేయకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఆయా హోటల్స్ పై, వైన్ షాప్ పర్మిట్ల రూములపై శ్రద్ధ వహించి వెంటనే చర్యలు తీసుకొని అందుకు బాధ్యులైన వారి హోటళ్ళను మూసి వేయించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# జనాభా దామాషా ప్రకారం

స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు చేయండి బీసీ కులగణన దేశానికే ఆదర్శంలి

రేవంత్ నాయకత్వంలో సామాజిక న్యాయం...

బీసీలంతా ముఖ్యమంత్రికు రుణపడి ఉంటాం..

ముదిరాజ్‌లను బీసీడీ నుంచి బీసీఏలోకి మార్చండి...

ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేత..

నీలం మధు ముదిరాజ్ ...

సీఎం రేవంత్ ఆధ్వర్యంలో పూలే భవన్‌లో బీసీ ముఖ్య నేతల సమావేశం... కీలక అంశాలపై చర్చ



**సర్కార్ న్యూస్ ప్రతినిధి కోట వెంకటేశ్వరరావు:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కుల గణన ద్వారా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు, శనివారం జ్యోతిరావు పూలే భవన్ (ప్రజా భవన్ ) లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ కుల గణన, బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీలో బిల్లు అంశంపై బీసీ ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశంలో నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని బహూకరించి ఘనంగా సత్కరించి బీసీల అభ్యున్నత్తికై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమక్షంలో వినతి పత్రం అందించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టే అంశంతో పాటు బీసీల సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాలపై చర్చించారు. ఇప్పటివరకు తమ వివరాలు నమోదు చేయని వారి కోసం ప్రత్యేకంగా మరొకసారి స్పెషల్ కులగణన డ్రైవ్ ను ఏర్పాటు చేసిన విషయం పై చర్చ జరిగింది. ఈ సమావేశానికి హాజరైన పలువురు బీసీ నాయకులు ముఖ్య నేతలు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా నీలం మధు జనాభా దామాషా ప్రకారం బీసీ లోని అన్ని కులాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం రిజర్వేషన్లు కల్పించే అంశం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. దానికి తోడు చిరకాలంగా ముదిరాజుల డిమాండ్ అయిన బీసీ "డీ" నుంచి బీసీ "ఏ" లోకి చేర్చాలని ముఖ్యమంత్రిని కోరారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తు దీర్ఘ కాల డిమాండ్లను పరిష్కరించే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తూ బీసీ కుల గణన చేపట్టి 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ అసెంబ్లీ లో చట్టబద్ధత కల్పిస్తున్నారని తెలిపారు. ఇందు కోసం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి త్వరలో రాజ్యాంగ అంశాలకు అనుగుణంగా బిల్లును ఆమోదించనున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడలేని లేనివిధంగా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి యావత్ బీసీ సమాజం రుణపడి ఉంటుందని స్పష్టం చేశారు. యావత్ దేశం అబ్బురపడేలా నిర్ణయం తీసుకున్న రేవంత్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ లో చట్టబద్ధత తర్వాత అన్ని వర్గాలకు రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఎస్ఎఫ్ఐ ప్రతిభ పరీక్ష విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం

సిద్ధార్థ పాఠశాలల కరస్పాండెంట్ దాసరి శ్రీపాల్ రెడ్డి



**కరీంనగర్, ఫిబ్రవరి 22 (వాయిస్ టుడే):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి ప్రతిభ పరీక్ష జిల్లావ్యాప్తంగా నిర్వహనకు ప్రణాళికలు తయారు చేశారు.ఈ పరీక్ష ప్రశ్నాపత్రం సిద్ధార్థ పాఠశాలల కరస్పాండెంట్ శ్రీపాల్ రెడ్డి చేతుల మిదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవుతున్న సందర్భంలో ఎస్ఎఫ్ఐచే నిర్వహించే ప్రతిభ పరీక్ష విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు.మార్చి 21నుండి ప్రారంభం అవుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో కరీంనగర్ లోని విద్యార్థులు భయాందోళనలకు గురి కాకుండా మంచి మార్కులు వచ్చేవిధంగా ఈ పరీక్ష ఉపయోగపడుతుందని వారు అన్నారు.పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ పోరాటాలే కాకుండా పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీయడం కోసం చుక్కా రామయ్య ఆధ్వర్యంలో ప్రతిభ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది అని.ప్రశ్న పత్రం అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే తయారు చేయడం జరిగింది అన్నారు.ఈ పరీక్ష విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు.పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ నుండి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు ఇషాక్, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్ పాల్గొన్నారు.

## అనంతగిరి గ్రామంలో శ్రీ దుబ్బ రాజరాజేశ్వర స్వామి మహాశివరాత్రి జాతరకు ముస్తాబైన ఆలయం



ఇల్లంతకుంట, మండలంలోని అనంతగిరి గ్రామంలో శ్రీ దుబ్బ రాజ రాజేశ్వర స్వామి వారి మహాశివరాత్రి జాతర మహోత్సవం ఈ నెల 23 నుండి 28 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు వైదిక నిర్వాహకులు చెరుకు పవన్ శర్మ,గ్రామ ప్రజలు తెలియజేసారు. మహాశివరాత్రి జాతర నిర్వహణ కోసం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చదిద్దారు. ఆదివారం నుండి శుక్రవారం వరకు లోక కళ్యాణనార్థం పలు రకాల దైవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ దేవదేవుడి కరుణ కటాక్షాలు పొంది స్వామి వారి సేవలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నరేందర్ రెడ్డి గెలుపుతోనే పట్టభద్రులకు మేలు

పట్టభద్రులు విజ్ఞతను ప్రదర్శించాలి

ఇల్లంతకుంట మండల పార్టీ విస్తృత స్థాయిసమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**మానకొండూరు, ఫిబ్రవరి 22 (వాయిస్ టుడే):** పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి గెలుపుతోనే పట్టభద్రులకు మేలు జరుగుతుందని మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో పార్టీ మండల అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్,నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి గెలిపించు కోవాల్సిన చారిత్రక అవసరం పట్టభద్రులపై ఉందన్నారు. పోటీలో ఉన్న ఎమ్మెల్సీ అభ్యర్థుల్లో సేవ చేసే గుణం, పనులు చేసి పెట్టే సత్తా ఎవరికి ఉందో పట్టభద్రులు బేరీజు వేసుకోవాలని,ఓటు వేసే విషయంలో విజ్ఞతను ప్రదర్శించాలని ఆయన పట్టభద్రులను కోరారు. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన నరేందర్ రెడ్డి అధ్యాపక వృత్తి చేపట్టి విద్యాసంస్థల అధిపతి వరకు ఎదిగారని, ఎంతో పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే కాకుండా ఫీజుల్లోనూ రాయితీ కల్పిస్తున్నారని, అంతేకాకుండా తన విద్యాసంస్థల్లో 5వేల మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించారని చెప్పారు.వృత్తిపట్ల నరేందర్ రెడ్డికి ఎంత అంకితభావం ఉందో పట్టభద్రుల సమస్యల పరిష్కరించే విషయంలోనూ అంతే నిబద్ధతను ప్రదర్శిస్తారన్నారు. కులం, మతం ముసుగులోపడి మోసపోవద్దని ఆయన పట్టభద్రులకు హితవు పలికారు.కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిపై ప్రత్యర్థి అభ్యర్థులు పనిగట్టుకొని దుష్ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే కవ్వంపల్లి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలు,రైతు రుణమాఫీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. స్థానికుడు, మనకు అందుబాటులో ఉండే నరేందర్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ రఘువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఊట్కూరి వెంకట రమణా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతగిరి వినయ్ కుమార్,పసుల వెంకట్, ఎలగందుల ప్రసాద్, చిట్టి ఆనంద రెడ్డి, కడగండ్ల తిరుపతి, అంతగిరి బాల పోచయ్య, గ్రామాల పార్టీ అధ్యక్షులు, క్లష్టర్,బూత్ ఇంచార్జీలు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యకే బీసీ సంక్షేమ సంఘాల సంపూర్ణ మద్దతు



**కరీంనగర్, ఫిబ్రవరి 22 (వాయిస్ టుడే):** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపు తధ్యమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ అన్నారు.మంకమ్మతోటలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన మల్క కొమురయ్యకే బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు.ఈ ఎన్నికలు 2028లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు సెమీఫైనల్ అని ఇది రాజకీయ ముఖచిత్రాన్ని మార్చబోతున్నాయని పేర్కొన్నారు. బీసీ అభ్యర్థులను చట్టసభల్లోకి పంపటం ఖాయమన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ ఉపాధ్యాయ అగ్రకుల పార్టీలలో విసిగి పోయారన్నారు. బహుజనులు అంతా టీచర్ ఎమ్మెల్సీ బీసీ అభ్యర్థి మల్క కొమురయ్యను భారీ మెజార్టీతో గెలిపించి చరిత్ర సృష్టించబోతున్నారని తెలిపారు. బీసీ టీచర్ ప్రమోషన్లలో రిజర్వేషన్ల సాధనకు క్రిమిలేయర్ ఎత్తివేత, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వ్యతిరేకంగా పోరాడమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాయిల రాజ్ కుమార్,గుమ్మడి శ్రీనివాస్ , అంతగిరి రాజు,కుమార్,బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.



కరీంనగర్, ఫిబ్రవరి 22 (వాయిస్ టుడే): ఎన్డీఆర్ఎఫ్ అధికారులకు కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ ఫోన్.. ఎస్ఎల్ బీసీ టన్నెల్ దుర్ఘటన నేపథ్యంలో సహాయ చర్యలు చేపట్టాలని ఆదేశం.. కాసేపట్లో ఎస్ఎల్ బీసీ టన్నెల్ దుర్ఘటన వద్దకు చేరుకోనున్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, విజయవాడ నుండి 2, హైదరాబాద్ నుండి మరో టీంతో కలిసి ప్రమాద ఘటనా స్థలికి ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ చేరుకోనున్నారు.

# దేశం గర్వించదగ్గ గొప్ప నేత మౌలానా అబుల్ కలామ్ ఆజాద్

సుడా చైర్మన్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా మైనారిటీ నేతకు అవకాశం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది: యం.డి. తాజ్



**కరీంనగర్, ఫిబ్రవరి 22 (వాయిస్ టుడే):** దేశ మొదటి విద్యా శాఖ మంత్రి స్వర్గీయ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజ్ ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఇతర నేతలు హాజరై అబుల్ కలాం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ గొప్ప నేత మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ అని, దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని దేశంలో అక్షరాస్యత శాతం పెంచి ఈ దేశాన్ని నాగరికత వైపు నడిపించిన మేధావి అబుల్ కలాం మైనారిటీ నేతకు అవకాశం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది. కానీ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకొని వారిని చిన్నచూపు చూస్తూ పరోక్ష దాడులకు దిగుతున్నారని అన్నారు,అబుల్ కలాం ఆశయ సాధనకోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్ నాయక్, నేహాల్ అహమ్మద్, ముస్తాక్ ,లాయికు ,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కంరుద్దీన్, సలీమ్ ఉద్దీన్, కాజా ఖాన్, మహమ్మద్ చాంద్ , షబానా మహమ్మద్ హనీఫ్, విక్టర్, కుర్రపోచయ్య,అబ్దుల్ బారి, షహేన్షా,బషీరుద్దీన్, ఆరిఫ్ ఖాన్,వంగల విద్యాసాగర్,అజీమ్, ఇమామ్,అస్మత్ ,జమీల్ ఖాన్,కలీం, అక్బర్,మంద మహేష్,కుంభాల రాజకుమార్ ,వీర దేవేందర్ ,ముల్కల యోనా, నాగుల సతీష్, వనం రాము పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి: మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**కరీంనగర్, ఫిబ్రవరి 22 (వాయిస్ టుడే):** ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాద్,ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వి. నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పట్టభద్రులను కోరారు. కరీంనగర్ పట్టణంలోని ఎస్ఆర్ డిజి ప్రైమ్ స్కూల్ లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే సుమారు 55 వేల ఉద్యోగాలు ఇచ్చిందని, నిరుద్యోగులకు జాబ్ కాలెండర్ విడుదల చేసింది అని, ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినట్లయితే నిరుద్యోగ పట్టభద్రుల ఉన్నతికి పాటు పడే అవకాశం ఉంటుందని కావున కాంగ్రెస్ అభ్యర్థి అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోమానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తో కలిసి ప్రచారంలో పాల్గొన్న సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# 24వ తేదిన జరిగబోయే బహిరంగ సభను విజయవంతం చేయండి : మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్, ఫిబ్రవరి 22 (వాయిస్ టుడే):** రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 27వ తేదీన జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి అన్నారు.ఇక్కడ మెజారిటీ ఎక్కువ తేవాలని అందరం కలిసి మా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం అన్నారు. నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధానత్య ఓటు వేసి గెలిపించండి అన్నారు. 24వ తేది సాయంత్రం 4 గంటలకు ఎస్ఆర్ఆర్ కాలేజి గ్రౌండ్ లో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రులుగా నేను శ్రీధర్ బాబు సభలో పాల్గొంటాము. ప్రజా పాలన వచ్చిన తర్వాత ఎలాంటి కార్యక్రమాలు చేపట్టమో ముఖ్య మంత్రి చెప్తారు. పట్టభద్రులు ఆలోచన చేయాలి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి.మేము 8 మంది ఎమ్మెల్యేలం జిల్లా అభివృద్ధికార్యక్రమాలు మా బాధ్యతగా తీసుకుపోతున్నాం. సిరిసిల్లలో వాళ్ళు పెండింగ్ పెట్టిన బకాయిలు తీర్చడంతో పాటు అక్కడ వారికి ఉపాధి కల్పించాం. మహిళా సంఘాలకు ఇచ్చే చీరల ఆర్డర్ ఇచ్చాం వారికి అండగా నిలబడ్డం. వేములవాడలో ఆలయ అభివృద్ధి, నితన్నదాన సత్రం ముఖ్యమంత్రి నిధులు కేటాయించారు.శంకు స్థాపన చేశారు.గత ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి ఒక్క రూపాయి ఇవ్వలేదు.మిడ్ మానేరు ముంపు గ్రామాల సమస్య రావణ కాస్టగా మారితే ఆ గ్రామ అల్లుడిని అని చెప్పుకునే ముఖ్య మంత్రి మీరు ఏం చేశారు.మా ప్రభుత్వం బాధితులకు 4600 ఇండ్లు సంక్షన్ చేసింది.శాతవాహన యూనివర్సిటీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పడింది. కాలేజి అభివృద్ధి అనేక రకాలుగా కృషి చేశాం. యూనివర్సిటీకి లా కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ రాబోతుంది.చొప్పదండి నియోజకవర్గంలో కొండగట్టు ఆలయం, నారాయణపూర్ రిజర్వాయర్ పూర్తి కాబోతుంది. హుస్నాబాద్‌లో గౌరవెల్లి గండి పల్లె ప్రాజెక్ట్ పూర్తి కాబోతుంది. మానకొండూరులో ఐటీ పార్టీ కవ్వంపల్లి ఆధ్వర్యంలో అభివృద్ధి, హుజురాబాద్ నియోజకవర్గంలో, కరీంనగర్ అభివృద్ధిపై ఐక్యంగా ముందుకు పోతున్నాం. జిల్లాకు సంబంధం లేని వ్యక్తులు మాట్లాడితే మేం చేస్తం అంటే మాట్లాడే పరిస్థితి లేదు.ఉత్తర తెలంగాణ లోనీ ప్రతి జిల్లాలో మేము 50 శాతం ఉన్నాం.మొదటి ఓటుతో గెలవాలనే ప్రయత్నం కొనసాగిస్తున్నాం. రేపు ఎల్లుండి క్షేత్ర స్థాయిలో ఓటరును కలవాలి. రైతులు ,విద్యార్థుల పక్షాన అనేక రకాలుగా అందరం కలిసి శ్రమ పడుతున్నాం. ప్రభుత్వం పక్షాన అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా మౌలిక సదుపాయాలు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ , డైట్ ఛార్జీల పంపు ,టీచర్ల బదిలీలు, ప్రమోషన్లు,55 వేల ఉద్యోగాలు ఆర్టిస్టీ లో ఉచిత ప్రయాణం ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ,సన్న వడ్లకు 500 బోనస్,రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఇలా ఎన్నో చేశాం.రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు , ఇందిరమ్మ భరోసా పంపిణీ ఎన్నో కార్యక్రమాలు చేపడుతు న్నాం. బిఆర్ఎస్ ఆర్థిక విధ్వంసం చేసిన మేము ఎన్నో కార్యక్రమాలు ముందుకు తీసుకుపోతున్నాం.బండి సంజయ్ రెండు సార్లు ఎంపీ రెండు సార్లు కేంద్రంలో అధికారంలో ఉంది బండి సంజయ్ ఆరు ఏళ్లలో కరీంనగర్ పార్లమెంటు కి తెలంగాణ కి ఏం తెచ్చారో తెచ్చిన తర్వాత ఓట్లు అడగాలి. నేను మాజీ పార్లమెంట్ సభ్యుడిగా ఏం చేశానో చెప్పుకునే ధైర్యం ఉంది. పాస్ పోర్ట్ ఆఫీస్,తిరుపతి రైలు, మోడల్ స్కూల్ ,కేంద్రీయ విద్యాలయాలు ఎన్నో చేశాం. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేస్తే అఫిడవిట్ ఇచ్చిన పార్టీ.రేపు రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసన సభలో చట్టబద్ధం చేసిన తరువాత విద్యా ఉపాధి అవకాశాల్లో కేంద్రంలో బిల్లు తెచ్చే బాధ్యత మీది మిమ్మల్ని వదిలిపెట్టం.రంజాన్ మాసంలో ఉద్యోగులకు కొంచెం ముందుగానే పంపిస్తారు.ఆంధ్రప్రదేశ్ లో పొత్తులో ఉన్న మీరు మాకన్నా రెండు రోజుల ముందే జీవో ఇచ్చారు. ఇక్కడ మత రాజకీయాలు చేస్తున్నారు.శాసన సభ్యులం,పోటీ చేసిన నాయకులం అందరం కలిసి విజ్ఞప్తి చేస్తున్నాం. పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి.24 వ తేది ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజిలో జరిగే పట్టభద్రుల సమావేశానికి పట్టభద్రులు రావాలి ప్రతి ఒక్కరు పాల్గొనాలి.బీసీల్లో కూడా ముస్లింలు ఉన్నారు. బీసీల జనాభా 56 శాతం. ఈరోజు తీసుకున్న నిర్ణయం బలహీన వర్గాల్లో మార్పు తీసుకురాబోతుంది.ప్లానింగ్ డిపార్ట్మెంట్ తెలంగాణ ప్రభుత్వ శాఖ.బీసీ కమిషన్ దగ్గర సిబ్బంది లేదు.బీసీ మంత్రిగా తెలంగాణ కుల సర్వే లో సిఎస్ ఆధ్వర్యంలో ప్లానింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో లక్ష మంది ఉద్యోగులతో సర్వే జరిగింది అన్నారు పట్టభద్రులను కొనుక్కుంట అనే వ్యక్తికి ఓటు అవసరమా పట్టభద్రులు ఆలోచించాలి అన్నారు.డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ కరీంనగర్ పట్ట బద్రులకు మేము విజ్ఞప్తి చేస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 50వేల ఉద్యోగాలు ఇచ్చాము. మార్చిలో గ్రూప్స్ ఉద్యోగ ఫలితాల రానున్నాయి. భార్యా భర్తలు ఒకే ప్రాంతంలో ఉద్యోగం చేసుకునే విధంగా చేశాము. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు,ఉద్యోగులు సంతృప్తిగా ఉన్నారు. కేసీఆర్, కేటీఆర్, కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు.వుట్కూరీ నరేందర్ రెడ్డికి బిజెపి నేతలు ఇతరులు సాటి రారు.విద్యారంగంలో ఎన్నో సేవలు చేసి, పేద విద్యార్థులకు ఉచితంగా విద్యా దానం చేసినారు. నరేందర్ రెడ్డి.చిన్న స్థాయి నుండి ఎదిగారు. మోడీ 2000 ఉద్యోగాలు ఇస్తామన్నారు. కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేశారు.రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టబద్రులను కోరుచున్నాము అన్నారు. ఈకార్యాలయంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం,కరీంనగర్ పార్లమెంటరీ నియోజక వర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, మాజీ ఎంఎల్ఏ శంకర్ పాల్గొన్నారు.

# మాదిగ హక్కుల దండోరా పోస్టర్ ఆవిష్కరణ



**జమ్మికుంట ఫిబ్రవరి 22 (వాయిస్ టుడే):** ఈనెల 27, 28న నాగార్జునసాగర్ లో నిర్వహించే మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఎమ్ హెచ్ డి జిల్లా అధ్యక్షుడు రేణిగుంట్ల కుమార్ మాదిగ, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ దొడ్డే రాజేంద్రప్రసాద్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు పాత మార్కెట్ ఆవరణలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటా సాధించడానికి దశాబ్దాల సమస్య అయినా వర్గీకరణ అంశాన్ని పరిష్కరించుకోవడానికి మాదిగ జాతిని సంఘటితం చేసి పోరాటాలు చేయడమే సరైన మార్గమని భావించి 30 ఏళ్ల క్రితమే మాదిగ జాతి అస్తిత్వం హక్కుల కోసం దండోరా ఉద్యమాలు చురకైన నాయకత్వం పోషించడం జరిగింది. తద అనంతరం అంశాలపరమైన భేదాభిప్రాయాల కారణంగా నూతన జెండా అజెండాలతో నిర్మాణాత్మక లక్ష్యాలతో 2021 సంవత్సరంలో ఫిబ్రవరి 27న మాదిగ హక్కుల దండోరా సంఘాన్ని స్థాపించుకున్నాం. మాదిగ హక్కుల దండోరా సంఘం ఆవిర్భావం నుండి మాదిగ జాతి పక్షాన నిరంతరం పోరాడుతూ జాతికి రావాల్సిన హక్కుల కోసం పాలకులను ప్రశ్నిస్తూనే ఉద్యమిస్తూ ఉన్నాం అని అన్నారు. వెనుకబాటుతనం జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 11% రిజర్వేషన్ కల్పించాలి, హైదరాబాదులో మాదిగ అమరవీరుల స్మారక భవనానికి స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలి, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో కేటాయించిన అసైన్డ్, భూదాన్ భూములకు శాశ్వత పట్టాలు మంజూరు చేయాలి, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి దళితుల్లో ఎక్కువ శాతం జనాభా ఉన్న మాదిగలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలి అని పలు డిమాండ్లు లేవనెత్తారు. వీరికి జమ్మికుంట మినీ లెదర్ పార్క్ సాధన చర్మకార ఉత్పత్తి కారుల సంక్షేమ సంఘం వారు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు దొడ్డే శ్రీకాంత్, దొడ్డే రాజు, అంజి స్వామి దాసు, మోతే స్వామి, ఇమ్మడి రాజు, కొమురయ్య, శ్రీనివాస్ లింగయ్య పి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి..

## ఇల్లందకుంట తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులు

**ఇల్లందకుంట ఫిబ్రవరి 22 (వాయిస్ టుడే):** తెలంగాణ ఉద్యమకారుల హామీల అమలు నిర్ణయం వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో తీసుకోవాలి ఉద్యమకారుల ఫోరం ఇల్లందకుంట మండల శాఖ, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద పోస్ట్ కార్డు ఉద్యమ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ముఖ్యమంత్రి కి ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలని 100 పోస్ట్ కార్డులు పంపడం జరిగింది. ఈ సందర్భంగా టఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూడెడ్ల కుమారస్వామి, మండల అధ్యక్షులు రావుల రాజబాబు, నాయకులు ఆరే రమేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఉద్యమాలకు స్థానం కల్పించి గౌరవించిందని, ఉద్యమకారులకు 250 చదరపు



గజాల ఇంటి స్థలం వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే అమలు చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యకారులు చేసిన పోరాటాలు, త్యాగాల వల్లనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిందని అన్నారు. అలాంటి ఉద్యమ కారులను గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించిందని, ఉద్యమకారులకు ప్రభుత్వంపై నమ్మకం ఉందని వెంటనే హామీలను అమలు చేయాలని కోరారు. ఒక కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి, 25 వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం, గుర్తింపు కార్డులు, ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసిన ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చవలసిన అవసరం ఉన్నదని పోస్టుకార్డు ఉద్యమం ద్వారా గుర్తు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూడెడ్ల కుమారస్వామి, మండల అధ్యక్షులు రావుల రాజబాబు, నాయకులు ఆరే రమేష్ రెడ్డి, టఫ్ నాయకులు పెద్ది కుమార్, వీరారెడ్డి, రాజిరు, సమ్మయ్య, రాజేందర్, రాజయ్య,వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, భిక్షపతి, శివ, దిలీప్, సుమన్, అజయ్, శ్రీకాంత్, రాజు, గణేష్, టఫ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా యూరో కిడ్స్ స్కూల్స్ మొదటి వార్షికోత్సవం

విద్యార్థులు ఆటపాటలతో అనేక రంగాలలో నైపుణ్యత పెరగినప్పుడే చురుకుగా ఉంటారు....



**సికింద్రాబాద్, జనవరి 22 (వాయిస్ టుడే ప్రతినిధి):** విద్యార్థులు ఆటపాటలతో పాటు అనేక రంగాలలో నైపుణ్యత పెరగినప్పుడే చురుకుగా ఉంటారని యూరో కిడ్స్ స్కూల్స్ కరస్పాండెడ్ థామస్, ప్రిన్సిపాల్ విద్యావతి సూచించారు. శనివారం రోజు బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బర్కత్ పుర బ్రాంచ్ యూరో కిడ్స్ స్కూల్స్ మొదటి వార్షికోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు తమ ఆటపాటలతో ఎంతగానో ఆకట్టుకున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెడ్ థామస్, ప్రిన్సిపాల్ విద్యావతి మాట్లాడుతూ. విద్యార్థులు ఆటపాటలతో పాటు అనేక రంగాలలో వారికి నైపుణ్యత పెరగాలని అలాంటప్పుడే విద్యార్థులు చురుకుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ నిర్మల, టీచర్స్ ,హేమలత, అనిలా,పద్మావతి ,ఆర్తి ,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు - హుజురాబాద్ ఏ డి ఏ సునీత



**హుజురాబాద్ ఫిబ్రవరి 22 ( వాయిస్ టుడే):** హుజురాబాద్ డివిజన్లోని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతుల అవసరాలకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని హుజురాబాద్ డివిజన్ ఏడిఏ సునీత తెలియజేశారు. డివిజన్ పరిధిలోని వివిధ ప్రాథమిక సహకార సంఘాలకు యూరియాను పంపుతున్నామని కావున రైతులు తమ పరిధిలో గల సహకార సంఘాల ద్వారా యూరియాను కొనుగోలు చేసుకోవాలని రైతుల అవసరాల నిమిత్తం 167 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది కావున ఎలాంటి ఆందోళన చెందకూడదని ఆమె తెలియజేశారు

## బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న గాలి అనిల్ కుమార్



**వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు :** హైదరాబాద్ బేగంపేట్‌లోని పూలే భవన్ లో సీఎం రేవంత్ రెడ్డి, టిపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్. కాంగ్రెస్ పార్టీ కులగణన చేపట్టి.. బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను మొదలు పెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మలివిడత కులగణన కూడా వేగవంతం చేసి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం గాలి అనిల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన పేరుతో చారిత్రాత్మక నిర్?ణయం తీసుకున్నదని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కూడా అమలు చేస్తుందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే బీసీ కులగణన జరగడం గర్వకారణమన్నారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకొని మిగిలిన రాష్ట్రాల్లోనూ బీసీ కులగణన ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రంలోని బీసీలందరు కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని చెప్పారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఆశిస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.

## నయన మనోహరం.. లక్ష్య కూచిపూడి అరంగేట్రం



సంపూర్ణ ప్రత్యక్ష ఆర్కెస్ట్రాతో లక్ష్య రాచప్రోలు కూచిపూడి రంగప్రవేశం నయన మనోహరంగా కనుల పండువగా జరిగింది. చక్కని హావ భావ లయ విన్యాసాలతో చూడముచ్చటగా ఆయా అంశాలను నర్తించి హర్షధ్వానాలు ఆశీస్సులు అందుకుంది. రవీంద్రభారతిలో త్రిష్ణ కూచిపూడి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు, ప్రముఖ నాట్యగురు డా. అలేఖ్య పుంజాల శిష్యురాలు లక్ష్య రాచప్రోలు కూచిపూడి అరంగేట్రం వైభవంగా జరిగింది. ఇండోర్ లో స్పేస్ ఇంజనీరింగ్ లో ఎంటెక్ చదువుతున్న లక్ష్య ఎంతో చురుగ్గా నాట్య పరిణత ప్రదర్శించి అభినందనలు అందుకుంది. మహా గణపతిని స్మరిస్తూ ప్రదర్శనకు శుభారంభం పలికి మంగళంపల్లి బాలమురళి కృష్ణ సృజన "అమ్మా ఆనంద దాయని"తో ప్రేక్షకులను కట్టిపడేసింది. కాంభోజీ, భైరవి రాగాలలో సిద్దేంద్ర యోగి మాస్టర్ పీస్ భామా కలాపం ప్రవేశ దరువు లో లక్ష్య చూపించిన అభినయంతో కరతాళధ్వనులు మార్మోగాయి. త్యాగరాజా వారి సింగారించుకుని వెడలిరే, చూడరే చెలులారా, భక్త రామదాసు "తక్కువేమి మనకు" కీర్తనలకు లక్ష్య అంగీకాభినయ లయ నాట్య విన్యాసాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## ప్రపంచ దేశాల్లో భారతీయ వివాహాలకు గుర్తింపు: ఆచార్య కొలకలూరి ఇనాక్




**సికింద్రాబాద్, ఫిబ్రవరి 22 (వాయిస్ టుడే ప్రతినిధి)** ప్రపంచ దేశాల్లో భారతీయ వివాహాలకుమంచి గుర్తింపు ఉందని వెంకటేశ్వర యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. శనివారం రోజు ఎకనామిక్ టైమ్స్ మహా డెవలప్మెంట్ ఆధ్వర్యంలో బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరి జీవితంలో ప్రధానాంశమైన వివాహ సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు చాటి చెప్పాలని కోరారు. ప్రపంచీకరణ సాంకేతిక పెరుగుతున్న నేపథ్యంలో మన భారతీయ సంస్కృతి సాంప్రదాయ విలువలను భవిష్యత్తు తరాలకు తెలియజేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాలు, పరిచయ వేదికలు పెరుగుతున్న సాంకేతిక విప్లవంలో ఎలా అభివృద్ధి చెందాలనే తదితర అంశాలపై ఉచిత అవగాహన సేవా కార్యక్రమాలు చేపడుతున్న సంస్థ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎకనామిక్ టైమ్స్ మహా డెవలప్మెంట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం డేవిడ్ రాజ్, భాస్కరరావు, డేవిడ్ నోబుల్, కోటేశ్వరరావు, భాగ్యరాజ్, రవి కుమార్, రాజేంద్ర ప్రసాద్, రాజని తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన తహశీల్దార్ సునీతా



**ముదిగొండ మండలం ఫిబ్రవరి 22 వాయిస్ టుడే** ముదిగొండ మండల పరిధిలోని వల్లాపురం మల్లిఖార్జునస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో ఈ నెల 26 నుంచి జరగనున్న మహా శివరాత్రి వేడుకలకు సంబంధించిన జాతర ఏర్పాట్లను పరిశీలించిన తహసిల్దార్ సునీతా ఎలిజబెత్ ఈ సందర్భంగా ఆలయ అధికారులకు జాతర నిర్వాహకులకు పలు ముఖ్య సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమార్, పూజారి మాధవ శర్మ,కమిటి సభ్యులు తదితరులు ఉన్నారు.

# బీసీ కాలేజ్ హాస్టల్‌లో మెస్ బిల్లులు చెల్లించండి

### డిప్యూటీ సీఎంకు ఆర్ కృష్ణయ్య వినతి పత్రం



**సికింద్రాబాద్, జనవరి 22 (వాయిస్ టుడే ప్రతినిధి):** బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకునే బీసీ కాలేజ్, హాస్టల్స్ కు మెస్ బిల్లు వెంటనే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కను ఆయన కార్యాలయంలో బీసీ సంఘాల నాయకులతో కలిసి వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెస్ బిల్లులు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆర్ కృష్ణయ్య డిప్యూటీ సీఎంకు వివరించారు. అనంతరం ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ గత ఐదు నెలలుగా బీసీ హాస్టల్ లో మెస్ బిల్లులు, మూడు సంవత్సరాల నుండి హాస్టల్ అద్దె భవనాల బిల్లులు, కరెంటు బిల్లులు చెల్లించడం లేదని దీనితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. హాస్టల్ మెస్ బిల్లులు చెల్లించకపోవడంతో విద్యార్థులకు మాంసం గుడ్లు పప్పులు నూనెలు నిత్యవసర వస్తువులు నాణ్యమైన ఆహా రం అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. బిల్లులు రాకపోవడంతో హాస్టల్లో సరఫరా చేసే కాంట్రాక్టర్లు నిత్య వసర వస్తువులను నిలిపివేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కాలేజ్ హాస్టల్‌లో అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని సంవత్సరం నుండి అద్దె చెల్లించక పోవడంతో అద్దె యజమానులు భవనాలు ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. దీనితో విద్యార్థులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్ప టికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందించి భవిష్యత్తు తరాల పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

## రంగా సాయి పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల 41, వ వార్షికోత్సవం



**వరంగల్ ( వాయిస్ టుడే )ఫిబ్రవరి 22:** రంగశాయిపేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 41వ వార్షికోత్సవం మరియు క్రీడోత్సవన్ని శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వార్షికోత్సవలకు కు కళాశాల ప్రిన్సిపల్ డి .సంపత్ కుమార్ అధ్యక్షత వహించగా, వరంగల్ జిల్లా డీఐఈఓ డాక్టర్ శ్రీధర్ సుమన్ ముఖ్య అతిథిగా రావడం జరిగింది. ముఖ్య అతిధి డాక్టర్ శ్రీధర్ సుమన్ విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ తను ఈ ప్రాంతం వాసినేనని తను చదువుకునే రోజుల్లో ప్రతి పోటీ పరీక్షల్లో రంగశాయిపేట అభ్యర్థులే ముందుండేవారని ఈ కళాశాల విద్యార్థులు కూడా అలాంటి పోటీ తత్వాన్ని పెంపొందించుకొని ప్రతి ఇంటికి ఉద్యోగం సంపాదించాలని ఆకాంక్ష అని అన్నారు. కళాశాల లెక్చరర్స్ సొంతడబ్బులు పెట్టి పిల్లలకు మంచి వసతులు కల్పిస్తూ నాణ్యమైన బోధన చేస్తున్నారని అయన కొనియాడారు.అనంతరం విద్యార్థుల కు బహుమతి ప్రధానం చేశారు. భోజనం విరామం తర్వాత విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో బోధన బోధ నేతర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థుల తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులు అందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలి..



**వాయిస్ టుడే (ఉమ్మడి వరంగల్ జిల్లా) ఫిబ్రవరి 22:** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో టీ ఎస్ జె యు యూనియన్ సభ్యత్వాలను శనివారం జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు, ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్ కుమార్ లు కలిసి యూనియన్ సభ్యత్వ నమోదు కార్ర్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను, ఏ యూనియన్లు ఏనాడు కూడా పట్టించుకున్న పాపాన లేదన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి సభ్యునికి 5 లక్షల ప్రమాద భీమా ను రాష్ట్రం అంతటా అమలు చేస్తున్నామని అయన తెలిపారు. జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు మాట్లాడుతూ ఈ యొక్క సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్క జర్నలిస్టు ఉపయోగించుకోవాలని, ములుగు జిల్లాలోని జర్నలిస్టులందరూ సభ్యత్వం తీసుకొని దీనివల్ల వల్ల కలిగే ప్రయోజనాలను సభ్యులందరికీ వివరించారు. అదేవిధంగా విలేకరులందరం కలిసి ఐకమత్యంగా పోరాడాలనేదే మన యూనియన్ యొక్క లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ జె యు ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు పడమటింటి నగేష్, కోశాధికారి పొన్నాల స్వామి, ఉపాధ్యక్షులు ఏ నరేష్,హరినాదం, కునూరు మహేందర్ ,కిరణ్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ తిప్పనపల్లి రాజు,కే రాజు, సభ్యులు కె అనిల్ కుమార్, ఎం సంపత్, కోటిలింగాచారి, సంపంగి సాంబరాజు, కె రవి, గంద్రతి విజయాకర్, రమేష్ ,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో రీడింగ్ రూమ్స్ ఏర్పాటు చేయాలి: అదనపు కలెక్టర్ శ్రీజ



**ఖమ్మం, ఫిబ్రవరి -22 ( వాయిస్ టుడే):** ప్రతి మండలంలో రెండు పాఠశాలల్లో రీడింగ్ రూమ్ లు ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, విద్యార్థులకు పుస్తక పఠనం పై ఆసక్తి కలిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి మండలంలో రెండు పాఠశాలలను ఎంపిక చేసి, రీడింగ్ రూమ్ ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రంథాలయ సంస్థకు రావాల్సిన సెస్ వసూలుపై దృష్టి పెట్టాలన్నారు. గ్రంథాలయాల మరమ్మత్తులు, అభివృద్ధి పై దృష్టి పెట్టాలన్నారు. నిధుల లేమి కారణంగా నిలిచిన పనులను అందుబాటులో ఉన్న నిధులతో పూర్తి చేయాలన్నారు. గ్రంథాలయం ద్వారా గత సంవత్సర నిధుల కేటాయింపు, ఖర్చు, రాబోయే సంవత్సరం నిధుల ప్రతిపాదనలు సమగ్రంగా అన్ని వివరాలతో రూపొందించి, సంస్థ సభ్యుల సమావేశం వచ్చే వారంలో ఏర్పాటుచేసి, సభ్యుల తీర్మానం పిదప ఆమోదానికి పంపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా గ్రంథాలయ సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి అర్జున్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ నారాయణ పాఠశాలలో అకాడమికీ ఫెయిర్



**సికింద్రాబాద్/మేడిపల్లి, ఫిబ్రవరి 22 (వాయిస్ టుడే ప్రతినిది):** బోడుప్పల్ నారాయణ పాఠశాలలో శనివారం రోజు అకాడమికీ ఫెయిర్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైబరాబాద్ కమిషనరేట్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎమ్.నాగరాజు రెడ్డి ,పాఠశాల జియం. గోపాల్ రెడ్డి, ఏ జీ ఎమ్ బాలపరమేశ్వర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోఆర్డినేటర్స్, ఆర్ఎన్ హెడ్స్ విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా విద్యార్థులు వివిధ రకాలైన వైజ్ఞానికి ప్రదర్శనలు, విజ్ఞానశాస్త్ర పరిశోధనలు, వివిధ రకాలైన పండుగలను చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ముఖ్య అతిధులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్న తనం నుండి వివిధరకాలైన ప్రయోగాలను చేసి ఎంతో అభివృద్ధి సాధించాలని సందేశాన్నిచ్చారు. ఈ అకడమిక్ ఫెయిర్ కి విద్యా ర్థుల తల్లిందండ్రులు కూడా వచ్చి విద్యార్థులు చేసిన ప్రయోగాలను తిలికించి వారిని ఎంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృంధం, తదితరులు పాల్గొన్నారు.

## హోటల్ సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తి అరెస్టు



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 22 (వాయిస్ టుడే ప్రతినిది):** బిర్యానీ విషయంలో గొడవపడి హోటల్ సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తిని లాలాగూడ పోలీసులు అరెస్టు చేసి శనివారం రిమాండ్ కు తరలించారు. లాలాగూడ ఇన్స్పెక్టర్ రఘుబాబు తెలిపిన వివరాల ప్రకారం... నార్త్ లాలాగూడ ప్రాంతానికి చెందిన మహ్మద్ సలీం ఖాన్ (44) తన సోదరుడు జావీద్ తో కలిసి గురువారం రాత్రి లాలాగూడ లోని సూపర్ స్టార్ హోటల్ కు వెళ్లి బిర్యానీ పార్శిల్ తీసుకొని డబ్బులు చెల్లించకుండా వెళుతుండగా హోటల్ సిబ్బంది అతన్ని అడ్డుకున్నారని ఈ క్రమంలో గొడవ మొదలయి సలీం ఖాన్ పక్కనే ఉన్న ఇనుప రాడ్డుతో క్యాష్ కౌంటర్లో కూర్చున్న నిసార్ పై దాడి చేశాడు. హోటల్లోని పలు వస్తువులని సైతం డ్యామేజ్ చేశాడు. అనంతరం సలీం అక్కడి నుండి పారిపోయాడని బాధితుల నుండి అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు శుక్రవారం రాత్రి సలీంను అదుపులోకి తీసుకుని మరుసటి రోజు జ్యుడీషియల్ రిమాండు కు తరలించారు.

## ముగిసిన టాస్క్ మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ ప్రోగ్రాం



**ఖమ్మం ఫిబ్రవరి 22 ( వాయిస్ టుడే):** నగరంలోని స్థానిక గట్టయ్య సెంటర్లో ఉన్న కవిత డిగ్రీ కళాశాలలో మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ నాంది ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. ఈ శిక్షణా కార్యక్రమంలో ట్రైనర్ సోమరాజు విద్యార్థులకు ఉద్యోగ అన్వేషణకు కావలసిన కమ్యూనికేషన్స్ స్కిల్స్, బాడీ లాంగ్వేజ్, క్రిటికల్ థింకింగ్, మనీ మేనేజ్మెంట్ తదితర వాటి గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పి ఉషా కిరణ్ కుమార్ , కళాశాల ప్రిన్సిపల్ డా. సి హెచ్. రాధాకృష్ణమూర్తి , టాస్క్ డిడిఓ దినేష్, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు త్వరితగతిన ఉద్యోగం సాధించడానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డా. జి. పవన్ కుమార్, అదిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 23 ఫిబ్రవరి, 2025

## 3000 వేల మంది భక్తులతో 3 లక్షల హనుమాన్ చాలీసా పారాయణంకు ఏర్పాట్లు



**ఖమ్మం, ఫిబ్రవరి 22 ( వాయిస్ టుడే ):** శ్రీ స్తంబాద్రి ఆధ్యాత్మిక సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చొప్పున మూడు లక్షల పారాయణం జరుగుతున్న కార్యక్రమం ఏర్పాట్లు స్థానిక పెవిలియన్ గ్రౌండ్స్లో ముమ్మరంగా జరిగాయి . సుమారుగా 3,000 మంది పైచిలుకు భక్తులు పాల్గొంటారని తెలిపారు . ఆదివారం ఉదయం 7:30 నిమిషాలకు ప్రారంభమవుతుందని తెలిపారు . ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అలాగే మిగతా ప్రాంతాలు కూడా ఇలాంటి కార్యక్రమం ఇంతవరకు కనివిని ఎరగని రీతిలో జరుగుతున్నారు . ఈ కార్యక్రమంలో వేములపల్లి వెంకటేశ్వరరావు , గన్నవరపు నాగేశ్వరరావు , లగడపాటి రామారావు , ప్రతాపని నరసింహారావు , కురువెల్ల జగన్మోహన్ రావు , సూరా విష్ణు , కొత్త వెంకట నారాయణ , గన్నవరపు ఆదినారాయణ , వెదులపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు .

## నేడు ఖమ్మంలో జెయుహెచ్ సభ

హాఫిజ్ పీర్ ఖలిక్ అహ్మద్ సాబీర్ రాక



**ఖమ్మం ఫిబ్రవరి 22 ( వాయిస్ టుడే ):** జమియత్ ఉలేమా ఏ హింద్ సభ అదివారం స్థానిక మదర్సే ఇస్లామియా దారుల్ ఉలుమ్ లో సాయంత్రం 6:45 గంటలకు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మౌలానా సయీద్ అహ్మద్ ఖా షీ అధ్యక్షతన జరగనుందని జిల్లా ప్రధాన కార్యదర్శి ముఫ్తీ జలాలోద్దీన్, హాఫిజ్ మహమ్మద్ జవ్వాధ్ అహ్మద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత కమిటీ సభ్యులు సకాలంలో అత్యధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. నేటి పరిస్థితుల నేపథ్యంలో మన కట్టవ్యాలు, బాధ్యతలు అంశంపై ఈ సభలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

## సోషలిస్టు వ్యవస్థనే ప్రత్యామ్నాయం సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్



**కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 22**పెట్టుబడుదారి వ్యవస్థకు సోషలిజమే ప్రత్యాన్మాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి కందురి చంద్రశేఖర్ అన్నారు 176 ఏళ్ల క్రితం వెలువడిన కమ్యూనిస్టు ప్రణాళిక నేటికీ అనుసరణీయమని అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో రెడ్బుక్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ రాజకీయ ముసాయిదాను సామూహిక పఠనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆర్థిక అసమానతలు సహజంగానే పెరుగుతున్నాయని పేర్కొన్నారు 2008లో అమెరికాలో వచ్చిన ఆర్థిక సంక్షోభం ప్రస్తుత ప్రపంచ సంక్షోభంగా మారిందని వివరించారు నిరుద్యోగం పేదరికం పెరిగిందని మరోపక్క కొంతమంది కార్పోరేట్ శక్తులు పెట్టుబడిదారుల దగ్గర సంపద పోగుపడుతోందని చెప్పారు మనదేశంలో నేటికీ 85 కోట్ల మంది తెల్ల రేషన్ కార్డుల మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని మరోపక్క ప్రపంచ కుబేరుల్లో అదాని అంబానీ లాంటి వారు. చేరుతున్నారని వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలు దీనికి కారణమని స్పష్టం చేశారు. సోషలిజం మాత్రమే ఆర్థిక అంతరాలు లేని సమాజాన్ని సృష్టిస్తుందని కమ్యూనిస్టు ప్రణాళిక పేర్కొందని ఇది అందరికీ ఆచరణీయమని పేర్కొన్నారు సోషలిజం సాధించడం కోసం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతి రామ్ నాయక్ కొత్త నర్సింలు ముధం అరుణ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థికి విద్యాసంస్థల యాజమాన్యాల మద్దతు



**కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 22:** కామారెడ్డిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం పట్టణానికి చెందిన పలు విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు షబ్బీర్ అలీని సత్కరించి, అభ్యర్థి విజయం కోసం స్వచ్ఛందంగా పని చేస్తామని ప్రకటించారు.



**పాలేరు, ఫిబ్రవరి 22 (వాయిస్ టుడే):** హృద్రోగి కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ.. కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకులు భూక్యా సురేష్ నాయక్.. నేలపట్ల గ్రామానికి చెందిన తాటికొండ రేణుకకు హృదయ సంభంధిత సమస్యను తెలుసుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సురేష్ శుక్రవారం భాధితురాలి ఇంటికి వెళ్లి స్వయంగా పరామర్శించి,తన వంతు సహాయంగా 50కిలోల బియ్యంతో పాటుగా నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు యండి హఫీజుద్దీన్, కొరివి వెంకటరత్నం, మంకెన వాసు, కొక్కిరేణి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో మానసిక దృఢత్వాన్ని పెంపొందించడానికే "స్ఫూర్తి" కార్యక్రమం

వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద.

విద్యార్థులతో కలిసి పక్షి షార్ట్ ఫిలిం వీక్షించిన కలెక్టర్.. 15 ఏళ్లలో ప్రపంచాన్ని శాసించే స్థాయిలో భారత యువత...

10వ తరగతిలో 9.7 జీపీఏ సాధించే విద్యార్థులకు దావత్ ఇస్తానన్న కలెక్టర్..



**వరంగల్ (వాయిస్ టుడే) ఫిబ్రవరి 22:** విద్యార్థుల్లో మానసిక దృఢత్వాన్ని పెంపొందించడానికే "స్ఫూర్తి" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అభిప్రాయపడ్డారు. శనివారం వరంగల్ నగర పరిధి ఎన్ ఎన్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జరిగిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్ సత్య శారద, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణితో కలసి హాజరైనారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలసి కలెక్టర్ ముచ్చటించి వారు భవిష్యత్తులో ఏం కావాలనుకున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికనుగుణంగా క్రమశిక్షణతో ఇష్టపడి చదవాలన్నారు. పదవ తరగతిలో 9.7 జీపీఏ సాధించే విద్యార్థులకు దావత్ ఇస్తానని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులు భయం వీడితే ఏదైనా సాధించగలరని జిల్లా స్థాయి లో పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని నెలకొల్పే విధం గా ప్రేరణ కలిగిస్తున్నామని తెలిపారు. వచ్చే 15 ఏళ్లలో ప్రపంచాన్ని శాసించే స్థాయిలో భారత యువత నిలుస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆ స్థాయిలో తమ నైపుణ్యాలను పెంపొందించు కోవాలని, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ వినియోగించి నూతన ఆవిష్కరణలు చేయాలన్నారు. మొబైల్ ఫోన్లను, సాంకేతికతను (టెక్నాలజీ) అవసరం మేరకే వినియోగించుకోవాలని, అధికంగా వినియోగిస్తే బానిస లుగా మారి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. విద్యార్థులకు సాయంత్రం వేళలో అందించే స్నాక్స్ ను రుచిచూసిన కలెక్టర్ బాగుందని అభినందించారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్ కు గురి అవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా స్పందించిన కలెక్టర్ ఏ సి పి తో చర వాణి లో మాట్లాడి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భం గా విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్స్ రైటింగ్ ప్యాడ్స్ ను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ కౌసల్య ఆర్ డి ఓ సత్యపాల్ రెడ్డి ఏం ఆర్ ఓ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## పాలనకు మతం రంగు పూస్తున్న బిజెపి: సిపిఐ సమావేశంలో భాగం

**ఖమ్మం , ఫిబ్రవరి 22 ( వాయిస్ టుడే):** బిజెపి పాలనకు మతం రంగు పుస్తుందని ప్రతి దానిని మతం కోణంలోనే చూస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. మతాన్ని బూసిగా చూపి రాజకీయ ఎజెండాగా మార్చుకుని బిజెపి లబ్ది పొందాలని చూస్తుందని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఖమ్మం, వైరా, పాలేరు, మధిర నియోజక వర్గాల సమావేశం శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. మిడికంటి చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ మోడీ పదేళ్ల పాలనలో ప్రజల మధ్య మతపరమైన విభజన తీసుకు రావడంలో బిజెపి దాని అనుబంధ సంస్థలు సఫలీకృతమయ్యాయని ఆయన తెలిపారు. మెజార్టీ, మైనార్టీ పద్ధతిలో బిజెపి వ్యవహరిస్తుందని ఇదే పద్ధతి కొనసాగితే భవిష్యత్తులో దేశంలో శాంతి కొరవడుతుందని ఆయన అన్నారు. పాలనకు మతం రంగు పూయడం వల్ల లౌకికవాద భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందన్నారు. కార్పొరేట్లు సంపన్న వర్గాలు మినహాయించి మరో వైపు చూసే ఆలోచనలో బిజెపి లేదన్నారు. పెరుగుతున్న ఆర్థిక అంతరాలు, మత భావన దేశ




ఐక్యతను ప్రశ్నార్థకం చేసే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఆర్థికంగా భారత్ వెలుగుతుందని చెబుతున్న బిజెపి పాలనలో ఉపాధి కల్పన రంగాలు వట్టిపోయాయని వ్యవసాయ రంగం కూనరిల్లుతుందని చిన్నతరహా పరిశ్రమలు మూతపడ్డాయని కేవలం కార్పొరేట్ సంస్థలు మాత్రమే పురోగతిలో ఉన్నాయని ఆయన అన్నారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ వాటాకు ఇబ్బంది జరిగితే భారత కమ్యూనిస్టు పార్టీ సహించదన్నారు. కృష్ణా జలాలను తెలంగాణ భూములకు మళ్లించాలని చారిత్రక పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర సిపిఐదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతు భరోసా విషయంలో రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని అనుమానాలకు తావివ్వకుండా ప్రతి రైతుకు రైతు భరోసా అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని హేమంతరావు కోరారు. ఆయకట్టు చివరి భూములకు సాగర్ జలాలను అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, కొండపర్తి గోవిందరావు, ఏపూరి లతాదేవి, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా నేర సమీక్ష సమావేశం

ఫోక్సో, గ్రేవ్ కేసులపై త్వరితగతిన దర్యాప్తు
- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



**ఆసిఫాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ వాయిస్ టుడే:** కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నెలవారీ నేర సమీక్షా సమావేశం జరిగింది. పెండింగ్ కేసులు, అసాంఘిక కార్యకలాపాలు, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో ఫోక్సో, గ్రేవ్ కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తిచేయాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి కేసును పారదర్శకంగా విచారణ చేసి, నిర్దిష్ట కాలవ్యవధిలో చార్జిషీట్ దాఖలు చేయాలని సూచించారు. కేసుల పరిష్కారంలో న్యాయవ్యవస్థతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం ఇచ్చారు.

**అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు......:** గంజాయి రవాణా, జూదం, అక్రమ పశువుల రవాణా, పి.డి.యస్ బియ్యం అక్రమ రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలపై పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. పునరావృత నేరస్తులపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.

**పోలీసింగ్లో సాంకేతికత వినియోగం:** నేర నియంత్రణ లో సీసీ టీవీల ప్రాముఖ్యత ప్రజలకు వివరించి, గ్రామాల్లో వాటి ఏర్పాటు కోసం అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 సేవలపై విద్యార్థులు, ప్రజలకు మరింత అవగాహన కల్పించాలి అని సూచించారు.

**ప్రమాదాల నివారణ, ప్రజా భద్రత..:** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ట్రాఫిక్ నియమాలపై స్పెషల్ డ్రైవ్లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని సూంచారు.

**ఎమ్మెల్సీ ఎన్నికల పకడ్బందీ ఏర్పాట్లు:** ఈనెల 27న జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ పూర్తి సన్నద్ధంగా ఉండాలని ఎస్పీ తెలిపారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ ఆర్.ప్రభాకరరావు, ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, డీఎస్పీలు కరుణాకర్, రామానుజం, జిల్లాలోని సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

శాయంపేటలో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**శాయంపేట (వాయిస్ టుడే):** రాబోయే స్థానిక సంస్థల ఎన్ని కల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని, నిబద్ధత తో పనిచేసిన కార్యకర్తలకే అవకాశాలు వస్తాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణ రావు అన్నారు.శనివారం శాయంపేట మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అన్ని గ్రామాల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పదేళ్ల పాటు అధి కారంలో ఉన్న భారాస ప్రభుత్వం నిరుద్యోగులను తీవ్రంగా వంచించిందని ఆరోపించారు. యువత నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని నెలకొల్పినట్లు తెలిపారు. పేద, నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి 50 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో దాదాపు అన్ని గ్రామాలలో పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని, అందుకొరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కష్టపడే ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని, పదవులు కోరుకుంటే రావని, ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత గ్రామ నాయకులదేనన్నారు. వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో మండల నాయకులు, అన్ని గ్రామాల ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

**వర్గ విభేదాలు, కింది స్థాయి కార్యకర్తల అసహనం:** మండలంలో పార్టీ నాయకుల మధ్య సఖ్యత కొరవడడం, వర్గాలుగా విడిపోవడం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేయదలచిన ఆశావాహుల్లో ఆందోళన కలిగిస్తుంది. దీనికి తోడు మొదటి నుండి గెలుపోటముల్లో ఎమ్మెల్యే వెంట నడిచిన కింది స్థాయి కార్యకర్తలకు సముచిత స్థానం ఉండటం లేదని, వివక్ష చూపుతున్నారని కొందరు కోపంగా ఉన్నట్టు తెలుస్తుంది. ఎమ్మెల్యే గారు కూడా వర్గ విభేదాల గురించి మాట్లాడటం చూస్తుంటే వర్గ పోరు ఎమ్మెల్యే దృష్టికి వెళ్లినట్టు తెలుస్తుంది.అదే విధంగా పార్టీ యువతను పట్టించుకోక పోవడం లేదని దాని కారణంగా మండల వ్యాప్తంగా యూత్ నిరాశతో ఉందనే మాటలు వినిపిస్తున్నాయి.

## విద్యార్థులకు నైతిక విలువలను నేర్పేది కుటుంబ సభ్యులు

శ్రీ చైతన్య పాఠశాల కొంపల్లి-5 బ్రాంచ్ లో కుటుంబ విశిష్టత కార్యక్రమం

విద్యార్థులకు కుటుంబ విలువలను నేర్పేది కుటుంబ సభ్యులు అని శ్రీ చైతన్య ప్రిన్సిపల్ సాయి కృష్ణ అన్నారు. కొంపల్లి-5 బ్రాంచ్ లో శనివారం విద్యార్థులకు విశిష్టతను తెలియజేస్తూ వికాసం అనే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలోని పెద్దవారి యొక్క విలువలను గూర్చి విద్యార్థులకు తెలియచెప్పి వారు చెప్పే మాటలు ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తును ఇస్తుందని వారికి ఇది పునాది అని,పెద్దల ఆశీస్సులతో ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులను సన్మానించి అనంతరం బహుమతులు అందజేసి వారి ఆశీస్సులు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, నాయనమ్మ, తాతయ్యలు అలాగే కొంపల్లి జోన్ ఏజీఎం జీవి రమణారావు, ఆర్ఐ చక్రి, పాఠశాల ప్రిన్సిపల్ సాయి కృష్ణ, హాస్టల్ ప్రిన్సిపల్ చందు, అకడమిక్ జోనల్ కోఆర్డినేటర్ రవి, డీన్ గోవిందు, అసోసియేట్ డీన్ సంపత్,ఐపీఎల్ ఇన్చార్జి,శ్రవణ్ ఐకాన్ ఇంచార్జి శివానంద, సి బ్యాచ్ ఇన్చార్జి రణదీప్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## వెంకన్నకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ: భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి

**పాలేరు, ఫిబ్రవరి 22 (వాయిస్ టుడే):** పాలేరు నియోజకవర్గంలోని నాయకన్ గూడెం గ్రామానికి చెందిన అస్సిమేకల వెంకన్న అనే లబ్దిదారునికి రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశానుసారం ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన ఆర్థిక సహాయం 2,50,000/- పత్రాలను (ఎల్ వో సీ ) శనివారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో, క్యాంప్ కార్యాలయం ఇంచార్జీ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు భీష్మ చారి, కంచర్ల సుధీర్ రెడ్డి (నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్), నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి,శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డిని గెలిపించండి

### ప్రచారంలో పాల్గొన్న కనమేని చక్రధర్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్/ వాయిస్ టుడే ప్రతినిధి /మెంగని రాజు/ ఫిబ్రవరి,22:** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో శనివారం పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డితో కలిసి ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ ఓటర్లను కలుస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు,గుండెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి క్వింటా బియ్యం అందజేత : మండల యూత్ కాంగ్రెస్



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 22,( వాయిస్ టుడే):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములకనూర్ గ్రామంలో ఇటీవల కొదురుపాక సమ్మయ్య గుండెపోటుతో మరణించారు. భీమదేవదేవరపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కుల అనిల్, సభ్యులు మృతుని కుటుంబన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి క్వింటా బియ్యం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పోగుల శ్రీకాంత్, చిటుకూరి అనిల్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

## చట్టంపై అవగాహన సందస్సు



**వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా, ఫిబ్రవరి 22(జడ్చర్ల ):** నవాబ్ పేట్ మండలం లో నల్సా లీగల్ సర్వీసెస్ టు సీనియర్ సిటిజన్స్ స్కీమ్ అండ్ లాస్ రిలేటింగ్ టు ఉమెన్ పై న్యాయ అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ లీగల్ సర్వీసెస్ టు సీనియర్ సిటిజన్ ఆక్ట్ గురించి తెలిపారు వయో వృద్ధులైన పెద్దవారిని తమ కొడుకులు మంచిగా చూసుకోకుండా, వారి స్థితి గతులు పట్టించుకోకుండా, చదవడానికి విదేశాలకు వెళ్లిపోతున్నారు. కొడుకు కోడలు ఉమ్మడి కుటుంబంలో ఉండటానికి ఇష్టం లేక వయో వృద్ధులైన అత్త మామల ను మంచిగా చూసుకోకుండా ఏదో అనాథ ఆశ్రమంలో వదిలి వెళ్లిపోతున్నారు. ఆలాంటి వారి గురించే కొన్ని హక్కులు, చట్టాలు ఉన్నాయి అని చట్టాలపై అవగాహన కల్పించారు.మీకు ఏమైనా సమస్యలు వుంటే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మహబూబ్ నగర్ ను సంప్రదించి న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. మహిళల కు సంభందించిన చట్టాల గురించి మాట్లాడినారు. అలాగే వచ్చే నెల మార్చి 8- 03-2025 నాడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ యోగేశ్వర్ రాజ్, యాదవ్, వై .రవి కుమార్ యాదవ్ , సీనియర్ న్యాయవాది, శ్రీ. సి.రామకృష్ణ గౌడ్, న్యాయవాది సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నవాబ్ పేట ఎస్సై ఎమ్ విక్రమ్,శచంద్రశేఖర్,పంచాయతీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ ఆలయ వార్షికోత్సవం



**వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి 22:**ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఉదయం స్వామి వారి చిత్రపటంతో ఊరేగింపు తీశారు అనంతరం హోమం చేసి నవగ్రహ పూజ పూర్తి చేశారు. అర్చకులు గోపాల్ చారి నవీన్ చారి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా మహిళలు అధిక సంఖ్యలో మంగళ హారతులతో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లద్దునూరి హనుమండ్లు, రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ నునుగొండ మల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, నాయకులు నిమ్మ సుధాకర్ రెడ్డి, నల్ల పరశురాములు, నిమ్మ నారాయణరెడ్డి, బొమ్మిడి రాజలింగం, సూర నర్సయ్య, మోతే లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపల్లిలో వైభవంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

### అట్టహాసంగా బహుమతులు అందజేత



**వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఫిబ్రవరి22: (దేవరకద్ర):** దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయు లుగా మారి తమ తోటి విద్యార్థులకు చక్కగా విద్యా బోధన చేశారు. జిల్లా కలెక్టర్ గా కె.బాలకృష్ణ, డి ఇ ఓ గా అశ్విని కుమారి , యంఇఓ గా సాయి వరుణ్ తేజ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ యం గా యం.అఖిల్ చంద్ర, పాఠశాల హెచ్ యంగా జి.హారిక లతో పాటు మొత్తం 30 మంది ఉపాధ్యాయులుగా పాత్ర పోషించి విధులు నిర్వర్తించారు. ఆయా తరగతుల పాఠ్యాంశాల కు సంబంధించి ఆకర్షణీయమైన బోధనోప కరణాలు , చార్టులను ఉపయోగిస్తూ చక్కగా బోధన చేస్తూ అందరిచే శభాష్ అనిపించుకున్నారు. అనంతరం పాఠశాల హెచ్ యం ఎస్ .కల్పన అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా పాత్ర పోషించి పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం అభినందనీ యమన్నారు. ఈ వేడుక ద్వారా నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనే విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందన్నారు. విద్యార్థు లందరు వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చే విధంగా ప్రతి ఒక్కరు చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తు ను నిర్మించుకొని పాఠశాల పేరు చిరస్థాయిగా నిలపాలని కోరారు. చక్కటి విద్యా బోధన చేసి విద్యార్థుల మన్ననలు అందుకున్న ఉపాధ్యాయుల కు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ ఎం కెకె శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం ఎస్.కల్పన, ఉపాధ్యాయు లు అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, టి. నాగేశ్వర్ రెడ్డి, మురళీధర్, ఆస్రఖాద్రి,శంకర్, మదన్ మోహన్, సుజాత, విద్యా వాలంటర్ వెంకట్ రాములు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: ఏలూరి శ్రీనివాస్ రావు

### ఓయూలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం...




**సికింద్రాబాద్, ఫిబ్రవరి 22(వాయిస్ టుడే ప్రతినిధి):**ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, డిఏలు, పీఆర్సీ లను తక్షణమే ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. శనివారం రోజు ఉస్మానియా యూనివర్సిటీ ఈసీఈ ఆడిటోరియం లో ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ ప్రారంభించారు. సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, సచివాలయం, హైదరాబాద్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం 106 శాఖల ఫోరమ్స్ అధ్యక్ష, కార్యదర్శులు మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు తీర్మా నాలను ప్రవేశపెట్టారు.. ఆర్థిక శాఖ (ఈ-కుబేర్)లో పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే చెల్లించి, పెండింగ్ లో ఉన్న నాలుగు (4 ) డిఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ సమాన నిష్పత్తి లో చేసి ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఇ.హెచ్.ఎస్) ను వెంటనే అమలు పరచాలని కోరారు. ట్రస్ట్ లో ఉద్యోగులకు సమాన భాగస్వామ్యం ఉండాలన్నారు. రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘాలకు రికగ్నైజేషన్ పునరుద్ధరించి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్, ఆఫీసర్స్ కమిటీని ఏర్పాటు చేసి, రికగ్నైజ్డ్ సంఘాలకు ఆన్ డ్యూటీ ఫెసిలిటీ ని రెగ్యులర్ బేసిస్ లో పునరుద్ధరించాలని తీర్మానించారు. డి.పి.సి.ని సెప్టెంబర్ నెలలోనే అన్ని శాఖలలో నిర్వహించి ఉద్యోగులకు వెంటనే పదోన్నతి కల్పించాలన్నారు. ఉద్యోగులకు తెలంగాణ రెండవ పి.ఆర్.సి. ని వెంటనే అమలు చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న అద్దె వాహనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. అద్దె వాహనాలకు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ. 34 వేలను 2012లో నిర్ధారించిన విధంగా ఇప్పటికి చెల్లిస్తున్నారన్నారని, పెరిగిన డీజిల్ ధరలకు అనుగుణంగా కనీసం రూ.50 వేలకు పెంచాలని తీర్మానించారు. జి.ఓ.317 అమలులో నష్టపోయిన ఉద్యోగులు చేసుకొన్న ఫిర్యాదులను, దరఖాస్తులను పరిశీలించి క్యాబినెట్ కమిటీ సమర్పించిన నివేదిక ప్రకారం ఉద్యోగ సంఘ ప్రతినిధులతో చర్చించి ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలలో, పాత జిల్లాల ప్రకారం అన్ని విభాగాలలో అదనపు క్యాడర్ స్ట్రెంత్ ను వెంటనే మంజూరు చేయాలి. ప్రస్తుతం 1వ పి.ఆర్.సి. ని అమలుకు నోచుకోని ఉద్యోగులకు చివరి అవకాశం కల్పిస్తూ జిల్లాస్థాయి హెచ్.ఓ.డి.లకు అధికారాలు ఇస్తూ గడువు పెంచాలన్నారు. పదవీ విరమణ పొందిన అధికారుల సర్వీసు పొడిగింపు ఎట్టి పరిస్థితిలో చేయరాదని సూచించారు. ఈ సమావేశంలో అసోసియేట్ అధ్యక్షులు బి.శ్యామ్, కోశాధికారి ఎం. ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ జి.మల్లేశం,ఏ.జగన్మోహన్ రావు, బి. సహదేవ్,ఎం. రామకృష్ణ గౌడ్, ఎస్.నరహరి రావు, మహిళా ప్రతినిధి దీపారెడ్డి, కార్యదర్శులు, సభ్యులు తదితరులు హాజరయ్యారు.

## 5.లక్షలు విరాళం అందించిన పంచవటి విద్యాలయం యజమాన్యం: చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి



**వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా (పాలమూరు టౌన్):** విద్యా నిధి కి మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన పంచవటి విద్యాలయ యాజమాన్యం 5 లక్షల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ విజయేందిర బోయికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాఠశాల చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి అందజేశారు.విద్యా నిధి కి చేయూత ఇస్తున్నందుకు పంచవటి విద్యాలయ యాజమాన్యానికి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మహబూబ్ నగర్ పట్టణం లోని ప్రతి ఒక్కరూ విద్యా నిధి కి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు . ప్రతి సంవత్సరం విద్యా నిధి కి 5 లక్షల రూపాయల చొప్పున విరాళం అందజేస్తామని పంచవటి విద్యాలయ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహోర్, ఏర్పుల నాగరాజు, ఎం. ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించండి



**సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఫిబ్రవరి-22 వాయిస్ టుడే:** సుల్తానాబాద్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మున్సిపాలిటి బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్లను కలిసి నిరంతరం ప్రజల తరుపున నిలబడే కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డికి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరడం జరిగింది. అలాగే ఎమ్మెల్సీ ఓటు వేసే విధానాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, బిజెపి జిల్లా నాయకులు చిట్టవేని సదయ్య, కందునూరి కుమార్, మెండ శంకరయ్య, శేఖర్ మాస్టర్, ఎగోలపు మల్లికార్జున్, పోచంపల్లి ఈశ్వర్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# నడిరోడ్డుపై తండ్రిని చంపేశాడు

### వేధింపులు భరించలేక కుమారుడి దారుణం

**కుషాయిగూడ (హైదరాబాద్):** పట్టపగలు నడిరోడ్డుపై దారుణం చోటు చేసుకుంది. నిత్యం వేధిస్తున్నాడంటూ కన్నతండ్రిని కొడుకే కడతేర్చాడు. వందల మంది చూస్తుండగానే కసితీరా కత్తితో పొడిచి చంపాడు. ఈ దారుణం శనివారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో చోటు చేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం.. పెద్దపల్లి జిల్లా, వేంపల్లి గ్రామానికి చెందిన ఆరెల్లి మొగిలి, లావణ్య దంపతులు కొద్ది రోజుల క్రితం బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి లాలాపేట్ ఇందిరానగర్ లో ఉంటున్నారు. వారికి సాయికుమార్, శ్రావణి సంతానం. సాయికుమార్ (23) శివశక్తి ప్యాకర్స్ అండ్ మూవర్స్ నిర్వహిస్తుండగా కూతురు ఇంటి వద్దే ఉంటుంది. మద్యానికి బానిసైన మొగిలి నిత్యం మద్యం సేవించి భార్యను, కుమార్తెను హింసించేవాడు. తండ్రి తీరుపై సాయికుమార్ తరచుగా మండిపడేవాడు. అయినప్పటికీ మొగిలి తీరుమార్చుకోలేదు. ఈ క్రమంలోనే శనివారం మధ్యాహ్నం కూడా మొగిలి కుటుంబ సభ్యులతో గొడవ పడ్డాడు. ఈ క్రమంలో కొడుకుపై కత్తెరతో దాడి చేసేందుకు యత్నించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు వచ్చి మొగిలిని మందలించి వెళ్లారు. దీంతో ఆగ్రహించిన మొగిలి.. కొడుకు అంతు చూస్తానంటూ బెదిరించి ఇంట్లోంచి బయటకు వెళ్లాడు. తండ్రి తీరుతో ఆందోళన చెందిన సాయికుమార్ ఇంట్లోంచి వెళ్లిన తండ్రిని అనుసరించాడు. లాలాపేట్‌లో ఈసీఐఎల్ వైపుగా వెళ్లే ఆర్టీసీ




బస్సు ఎక్కడాన్ని గమనించి బస్సు వెనుకే బైక్‌తో అనుసరించాడు. బస్సు ఈసీఐఎల్ టెర్మినల్‌లోకి వెళ్తున్న సమయంలో బస్సులోంచి దిగిన తండ్రిని తన వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణా రహితంగా పొడిచాడు. తండ్రితో తనకు ప్రాణహాని జరుగుతుందన్న భయంతోనే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని రక్తం మడుగులో పడి ఉన్న మొగిలిని ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. సాయికుమార్‌ను అదుపులోకి తీసుకుని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. కాగా, హత్య విషయం తెలుసుకున్న మల్కాజిగిరి డీసీపీ పద్మజ, కుషాయిగూడ ఏసీపీ మహేశ్‌కుమార్‌గౌడ్‌లు ఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు.

## నేడు మహాకుంభాభిషేక సంప్రోక్షణ

### ఉదయం 11.54 గంటలకు ముహూర్తం
### ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి
### దేశంలోనే ఎత్తయిన దివ్యవిమాన బంగారు గోపురం

**యాదాద్రి/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ దివ్య స్వర్ణ విమాన గోపుర కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవానికి యాదగిరిగుట్ట క్షేత్రం ముస్తాబైంది. ఆదివారం జరిగే స్వర్ణ విమాన గోపురం ఆవిష్కరణకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. వానమామలై మఠం పీఠాధిపతి మధుర కవి రామానుజ జీయర్‌స్వామి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరగనుంది. గుట్టలో ఈ నెల 19 నుంచి నిర్వహిస్తున్న పంచకుండాత్మక నారసింహ యాగం పూర్ణాహుతి అనంతరం ఆదివారం ఉదయం 11.54 గంటలకు దివ్య స్వర్ణ విమాన గోపురం కుంభాభిషేక కార్యక్రమం జరుగుతుంది.

**68 కిలోల బంగారంతో తాపడం..:** యాదగిరిగుట్ట స్వర్ణ విమాన గోపురం దేశంలోనే ఎత్తయినదని చెపుతున్నారు. పంచతల రాజగోపురానికి సుమారు 68 కిలోల బంగారంతో తాపడం చేయించారు. రూ.5.10 కోట్ల ఖర్చుతో భక్తులు, దాతలు ఇచ్చిన బంగారం, నగదుతోపాటు, దేవస్థానం హుండీలో భక్తులు వేసిన కానుకలతో స్వర్ణ తాపడం చేపట్టారు.